

2 లో..

# నేడు గురుపౌర్ణమి

ఖమ్మం కల్చరల్, జూలై 9
ప్రభాతవార్త

ఆషాడ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపుకుంటారు.. మనకి జ్ఞానాన్ని అందించి .. ఏది మంచో ఏది చెడో చెప్పే వారు గురువులు. అలాంటి గురువులని పూజించడం కోసం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 10, జూలై 2025 16 పేజీలు


# సార్వత్రిక సమ్మె.. సక్సెస్









2 లో..

## సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

## ఉమ్మడి జిల్లాలో బంద్ సంపూర్ణం

ఖమ్మం బ్యూరో, (ప్రభాతవార్త)

ఉమ్మడి జిల్లా బంద్‌కు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సంపూర్ణంగా జరిగింది. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బీజేపీయేతర కార్మిక సంఘాలు పిలుపు మేరకు బుధవారం ఈ బంద్ జరిగింది. ఈ బంద్ కు ఏఐటీయూసీ,సిఐ టియు,ఐఎన్టీయుసి,టిజి బికెఎస్,ఐఫ్టియు తదితర సంఘాలు బంద్ నిర్వహించాయి.బంద్ వల్ల ఉమ్మడి జిల్లాలో ఆర్టీసీ బస్ లు, ప్రైవేట్ వాహనాలు, ఆటోలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి.వ్యవసాయ మార్కెట్లు,కూరగాయల మార్కెట్లు సైతం మూత పడ్డాయి.ప్రభుత్వ ప్రైవేట్,పాఠశాలలు మరియు కాలేజ్ లు తెరుచుకోలేదు.బస్ డిపోలకే బస్ లు పరిమితమయ్యాయి.కార్మిక సంఘాల నేతలు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం, సత్తుపల్లి,వైరా,ఇల్లందు,మణుగూరు తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

కార్మికుల కు ప్రయోజనకరంగా ఉన్న ప్రస్తుత చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తీసుకొచ్చిందని,వీటి ద్వారా కార్మికుల హక్కులకు భంగం కలుగుతోందని ఈసందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఉపన్యసించారు.కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా పదవి విరమణ పొందిన వారికి పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని...వ్యవసాయ కార్మికుల కు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని




2 లో..

పినపాక నియోజకవర్గంప్రభాతవార్త :

ఇంతకుముందనుకున్నట్లు రెవెన్యూ అంటేనే ఏదోఓ లోపం లేకుండా ఉండదని తెలుసుగానీ..మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో బయటపడ్డ ఒక అక్రమాన్ని చూస్తే మాత్రం ఈ శాఖ ఇంతగా "పురుగులు పడి కుళ్ళిందా" అనే ఆందోళన కలుగుతున్నది. డబ్బుకోసం ప్రాణాలు తీసేవాళ్ళని చూశాం.,కానీ ఓ బాధ్యతాయుత ఉద్యోగంలో ఉండి, చట్టాలను సక్రమంగా అమలుచేయాల్సిన కుర్చీలో కూర్చుని "ఆ" తహశీల్దార్ సమాజానికి ఎంత చేటు తెచ్చారో ఈ కథనాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది., అదేంటో పరిశీలిద్దాం. ఈ అరాచక అవినీతి పరంపర ఇలా సాగింది.

# ఆ తహశీల్దార్.. మరీ అంత దుర్మార్గుడా

- డబ్బుకోసం గడ్డి కరిచాడు
- బతికుండగానే ఓ మహిళను రికార్డుల్లో చంపేశాడు
- నకిలీ మరణధృవీకరణ పత్రంతో దొంగ వారసత్వం
- 1989లో పుడితే 1987లో చనిపోయినట్లు రికార్డు
- 37 ఏళ్ళ తర్వాత దొంగనాటకాలు
- బిసి యువతికి ఏకంగా "ఎస్‌టి" హోదా
- కళ్ళు..చెవులు మూసుకుని చోద్యం చూస్తున్న ఉన్నతాధికార్లు
- తనకేమీ తెలియదని స్పష్టం చేసిన గిర్దావార్.2
- మణుగూరు రెవెన్యూలో ఘరానా మోసం

### బతికున్న మహిళను రికార్డులో చంపేశారు

మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలోని గిరిజన తెగకు చెందిన "గనిబోయిన లక్ష్మి" కి సర్వే నెంబర్: 49/46 పై ఖాతానెంబర్: 121 మీద 1.27 కుంటల ఎసైన్డ్ భూమి ఉన్నది. కాగా ఈమె మరణించినట్లు రెవెన్యూ వారు ధృవీకరించేసి, ఈ 1.27 కుంటల భూమిని పానుగంటి శ్రీదేవి అనే మరో యువతి పేరుతో " వారసత్వం" మాడ్యూల్ కింద లక్ష్మి పేరిట ఉన్న రికార్డు హక్కుల్ని మార్చి పారేశారు. ఇది పచ్చి మోసం,దగా. ఎందుకంటే అసలు లక్ష్మి ఈరోజుకీ బతికే ఉన్నది. ఆమె మరణం ఓ భూటకం,




2 లో..

# గిరిజన గురుకులాల్లో బోధకుల.. గొడ్డు చాకిరి!

## తాత్కాలిక ఉద్యోగుల గోడు ఇది

ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ చేత గొడ్డు చాకిరి చేపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేరుకే పార్ట్ టైంగా పూర్తిస్థాయిలో విధులతో చాలీచాలని వేతనాలతో ఇక్కడ శ్రమ దోపిడీ జరుగుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో దాదాపు 1500 మంది

# సార్వత్రిక సమ్మె సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

కఠినంగా అమలు చేయాలని కార్మికుల 18 డిమాండ్లతో పాటుగా కేంద్రం అమలులోకి తెచ్చిన లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నినదించారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికులు,కర్షకులు మరియు అసంఘటిత కార్మికులు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు,వ్యవసాయ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సింగరేణికి 76 కోట్లు నష్టం....సమ్మె జరగకుండా చూడాలని యాజమాన్యం ఎంత ప్రయత్నం చేసినప్పటికీ లెక్క చేయకుండా, కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో రూ.76 కోట్ల బొగ్గు ఉత్పత్తికి నష్టం కలిగింది.కొత్తగూడెం లోని సింగరేణి కేంద్ర కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో బొగ్గు కార్మికులు ఆందోళన చేపట్టారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని పివికె ఫైవ్ ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ మైయిన్,ఇప్టారం, జెవిసి,జేకే, కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల్లో కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.ఏరియా వర్క్ షాపు,ఆటో వర్క్ షాపు, జీఎం ఆఫీసులు వెలవెలబోయాయి. అక్కడక్కడ బీజేపీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు కొందరూ సమ్మెలో పాల్గొనలేదు.

# గిరిజన గురుకులాల్లో బోధకుల గొడ్డు చాకిరి ..!

**(మొదటి పేజీ తరువాయి..)**

పార్ట్ టైం టీచర్స్, 500 మంది లెక్చరర్స్, 420 మంది కాంట్రాక్టు సిబ్బంది, 200 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. పార్ట్ టైం టీచర్స్ కు నెలకు రూ.18,200, లెక్చరర్స్ కు రూ. 23,400, కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.19,500, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రూ.15,600 వేతనం చెల్లిస్తున్నారు.

రెగ్యులర్ లెక్చరర్స్, టీచర్స్ రూ.1 లక్ష నుంచి రూ. 2 లక్షల 50 వేల వరకు కూడా వేతనాలు తీసుకుంటున్నప్పటికీ పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్ కి నెలకు రూ.25,000 దాటకుండా స్వల్ప వేతనాలు మాత్రమే ఇస్తుండటం శోచనీయం. జీతాలు తక్కువ చెల్లిస్తూ విధులు మాత్రం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా నిర్వహించాలని హుకుం జారీ చేయడం గమనార్హం. దీంతో కురుకులంలో శ్రమదోపిడి బట్టబయలైతోంది.

రెగ్యులర్స్ తో పాటు పూర్తిస్థాయిలో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పార్ట్ టైం ఉద్యోగులు దాదాపు రెండు దశాబ్దాలకు పైగా నెత్తి నోరు కొట్టుకుని రోదిస్తున్న ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.

**క్షణం క్షణం భయం భయంగా ...**

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు రోజుకొకరు ఎక్కడో ఒక్కొడా... రకరకాల కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగిపోతుండటంతో క్షణం క్షణం భయం భయంగా వీరు విధులు నిర్వహిస్తున్నారు. 202425 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ టీచర్స్, లెక్చరర్స్ భర్తీతో దాదాపు 3000 మందికి పైగానే పార్ట్ టైం ఉద్యోగులను తొలగించటంతో వారు రోడ్డున పడ్డారు. వీరికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకపోవడం గమనార్హం. గిరిజన గురుకులాల్లో 20 ఏళ్లకు పైగా పని చేసే పార్ట్ టైం బోధన, బోధనేతర సిబ్బంది ఉండటం విశేషం. ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, వేతనాలు కూడా పెంచకపోవడంతో కొందరు రిటైర్మెంట్ కు దగ్గరగా కూడా ఉండటం గమనార్హం.

గత ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న దాదావు 5 వేల మందికి పైగా కాంట్రాక్టు లెక్చరర్స్ ను గత బిఆర్ఎస్ సర్కార్ రెగ్యులర్ చేసింది. 2014 ముందు పనిచేసిన ప్రతి ఒక్కరూ రెగ్యులర్ అయ్యారు. పదేళ్ల సర్వీస్ ఉన్న వాళ్ల కూడా రెగ్యులర్ అయ్యారు. మరి అప్పటికే గిరిజన గురుకులాల్లో దాదావు 20 ఏళ్ల కు పైగా సర్వీస్ పూర్తి చేసిన పార్ట్ టైం ఉద్యోగులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం కూడా వీరి పైన కనీసపు జాలి చూపించలేదు. దీంతో గిరిజన గురుకులాల పార్ట్ టైం ఉద్యోగులు ఎంతగానో నష్టపోయారు.కనీసం కాంగ్రెస్ సర్కార్ అయినా మినిమమ్ టైమ్స్ స్కేల్ ఇస్తుందని గత 18 నెలలుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నప్పటికీ ఎండమావు గానే మిగిలిపోయింది.

**ఇది గొడ్డు చాకిరి కాదా ...!?**

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్,లెక్చరర్స్, సిబ్బంది విధుల నిర్వహణలో వేళాపాల లేనేలేదు. వీరు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు బడికి వస్తే, రాత్రి 10 గంటలకు ఇంటికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం టిఫిన్ డ్యూటీ, 8:15 నిమిషాలకే తరగతుల నిర్వహణ, మధ్యాహ్నం లంచ్ డ్యూటీ, సాయంత్రం స్నాక్స్ డ్యూటీ,మళ్ళీ రాత్రి 7 నుంచి 10 గంటల వరకు నైట్ స్టడీ అవర్స్ పేరుతో డ్యూటీ, హౌస్ మేడం డ్యూటీ, నైట్ స్టేయింగ్ డ్యూటీ, అవసరమైతే గేటు డ్యూటీ కూడా వీరితో చేపిస్తుండటం గమనార్హం. బయట వేరే అవకాశాలు దొరకక, చేసే గత్యంతరం లేక పార్ట్ టైం ఉద్యోగులు బతుకు బండిని భారంగా ఈడుస్తున్నారు. ఎవరికి చెప్పుకోలేక, చెప్పుకున్న సమస్య పరిష్కారం కాక వారు సతమతమవుతున్నారు. ఎవరైనా రెగ్యులర్ అధ్యాపకులు వస్తే అర్ధాంతరంగా ఉద్యోగాల నుంచి తొలగి పోవాల్సిందే. ఇటీవల కాలంలో అలా ఈ ఉద్యోగాలను వదిలి రోడ్డున పడ్డ కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.అక్రమ డిప్యూటేషన్ లు సైతం విచ్చలవిడిగా ఇవ్వడంతో కొందరు పార్ట్ టైం ఉద్యోగులు తొలగి పోవాల్సి వచ్చింది. ఇంత జరుగుతున్న వీరి పట్ల ఏ అధికారి కూడా కనీసకు సానుభూతిని తెలియ చేయకపోవడం గమనార్హం. కళ్ళ ముందే శ్రమ దోపిడీ జరుగుతున్నా ఇది అన్యాయం అని తెలిసినా కూడా ఎవ్వరు కూడా నోరు మెదపటం లేదు. రేష్నలైజేషన్ పేరుతో త్వరలో మరికొంతమంది పార్ట్ టైం ఉద్యోగస్తులను తొలగిస్తారు అన్న వార్తలతో వీరికి కునుకు పట్టడం లేదు. కొన్ని కోర్సులను కూడా రద్దు చేస్తారని ప్రచారం జరుగుతుండటంతో భీమాలిగే నక్కపైకి తాటికాయ పడ్డట్టు చందంగా వీరి పరిస్థితి తయారయింది. పార్ట్ టైం నాన్ టీచింగ్ స్టాఫ్ పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియ పూర్తికాకుండానే అర్ధాంతరంగా నిలిచిపోయింది. వీరి పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన గురుకులాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తుల శ్రమ దోపిడీపై దృష్టి సారించాలని పార్ట్ టైం ఉద్యోగస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. కనీసం తమకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు

# నేడు గురుపౌర్ణమి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్ణయించిన తిథి ఆషాడ శుద్ధ పూర్ణిమ. చతుర్వేదాలను పంచమ వేదంగా పేరు తెచ్చుకున్న మహ భారతాన్ని మనకందించిన వ్యాస భగవానుడు జన్మించిన రోజును వ్యాస పూర్ణిమ, గురుపూర్ణిమగా పాటిస్తున్నారు. అష్టాదశ పురాణాలు, మరెన్నో ఇతిహాసాలను మనకు ప్రసాదించి లోకాలకు గురువుగా ప్రసిద్ధి చెందాడు వ్యాస భగవానుడు. ఇతడు పరాశర మహర్షి, సత్యవతి దంపతులకు జన్మించాడు. ప ట్టుకతో నలుపురంగులో ఉండడంతో క్రిష్ణ ద్వైపాయనుడు అని నామకరణం చేశారు. పుట్టిన వెంటనే తల్లి అనుమతి తీసుకుని తపోవనానికి వెళ్లిపోయాడు. ఇతనికి బాదరాయణుడు. క్రిష్ణుడు అనే పేర్లు ఉన్నాయి. ఇక వ్యాసుడు అనేది ద్వాపరయుగంలోని ఒక పదవి పేరు ప్రతీ ద్వాపరయుగంలోను ఒక వ్యాసుడు జన్మిస్తాడు. వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించి క్రిష్ణ ద్వైపాయనుడు. వేద వ్యాసుడి గామారాడు. వేదాలను సంకలనం చేసి నాలుగు వేదాలను తన శిష్యులకు బోధించి వారిచే ప్రచారం చే యించాడు శిష్యుల్లో రుగ్వేదం పైలునికి యజుర్వేదం వైశంపాయునికి, సామవేదం జైమినికి, అథర్వణ వేదం సుమంతునికి బోధించాడు.

వేదాల్లోని సారాలను పదిమందికి చేరేలా చేసి సమాజంలో మంచిని మరింత పెంచడానికి ప్రయత్నించాడు కాబట్టే మనుషులకు గురువయ్యాడు. వ్యాస పూర్ణిమ రోజున శంకరం శంకరాచార్యం గోవింద బాదరాయణం సూత్ర భాష్యకృతౌవందే భగవంతౌపునఃపునఃఖి శ్లోకాన్ని పఠించి, విష్ణుపురాణం దానమిస్తే అంతా మంచే జరుగుతుందని పండితుల నమ్మకం.

పూర చంద్రుడు ఏ విధంగా లోకానికి చల్లని వెన్నెలను ప్రసాదిస్తాడో. ఆ విధంగా సత్యసాక్షాత్కారం ఎ చెందిన సద్గురువు తప్తహృదయులకు సాంత్వన చేరూరుస్తాడని గురుపౌర్ణమి సూచిస్తోంది.

గురుపౌర్ణమి సందర్భంగా శిష్యులు తమ ఆధ్యాత్మిక ప్రగతిని సమీక్షించుకుంటూ లోటుపాట్లను సరిదిద్దుకునే ప్ర యత్నం చేయాలని ఆశిద్దాం

# విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం ఇప్పగూడెం జడ్పీసెకండరీ పాఠశాలను సందర్శించి 9,10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.యూనిఫామ్స్, నోట్‌బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలాఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు.సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టులు కష్టంగా ఉన్నాయి, కెరియర్‌లో ఎవరెవరు ఏమేం కావాలి అనుకుంటున్నారో ఒక్కొక్క విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని, బియ్యం, కూరగాయలను బాగా కడగాలని,వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రధానోపా ధ్యాయులు రఘుజి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ కేసులను గుర్తించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిబిముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం వందరోజుల కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు.ముందుగా ఓపి రిజిస్టర్‌ని పరిశీలిస్తూ ప్రతిరోజు ఎంతమంది వస్తారని కలెక్టర్ ప్రశ్నించగా డాక్టర్ ప్రణీత వివరిస్తూ సుమారు 50మంది వైద్యం పొందుతున్నట్లు తెలియజేశారు. అలాగే ఓపికి వచ్చిన వారిలో 7గురిని అనుమానితులను ఎక్రే కొరకు పంపినట్లు తెలిపారు. ఈనెల 10వతేదీ నుండి 14వ తేదీవరకు ఇప్పగూడెం, కోమటిగూడెం, నమిలిగొండ సముద్రాల గ్రామాలలో క్యాంపులను నిర్వహించి టి.బి. అనుమానితులను గుర్తిస్తామన్నారు. కాన్పులపై కలెక్టర్ ఈడిడి క్యాలెండర్ పరిశీలించి వివరాలు కోరగా 6గురిని ప్రసవాల కొరకు ఎంసిహెచ్ కు పంపడం జరిగిందన్నారు. ఫార్మసిని సందర్శించి మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సిడిలో ఉన్నవారికి మందులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత పి.హెచ్. ఎన్.రమణ, ఫార్మసిస్ట్ ప్రపుల్ల ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ ఎంపీహెచ్‌ఎస్ పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువగా ఇంకుడు గుంతల నిర్మాణాలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :*

ప్రతీ నీటిబొట్టు వృధాగా పోకుండా భద్రంగా ఉండేలా అలాగే భూగర్భ జలాలను సంరక్షించాలన్న సంకల్పానికి అనుగుణంగా జిల్లా అధికారులు విశేషంగా కృషి చేశారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.క్యాంప్‌ఆఫీస్ ఆవరణలో బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ ఇంకుడు గుంతను నిర్మించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా మన నీరులో భాగంగా జిల్లాలో 5వేల నిర్మాణాలను లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి వివిధశాఖల అధికారులు కృతనిశ్చయంతో పనిచేశారన్నారు. ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే 3620నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయమన్నారు.చాలా శ్రమించి గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న రాళ్లను, సిమెంట్ దిబ్బలను సేకరించి ఇంకుడు గుంతలను నిర్మించడం పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్క శాఖ అధికారులను, వారి సిబ్బందిని అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్షపునీరు వృధాగా పోకుండా భూమిలోకి ఇంకెలా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. అధికారులు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే వివిధ సంక్షేమ పథకాల జిల్లాను ముందంజలో నడిపేందుకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ వసంత, ఇంచార్జ్ కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అదనపు డిఆర్‌డిఏలు, డీపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రేగాకు మాతృవియోగం

- నివాళులర్పించిన పలువురు మాజీ శాసనసభ్యులు
- రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి
- అంతిమయాత్రకు భారీగా తరలిన జనం

కరకగూడెం, ప్రభాతవార్త:

రేగా కాంతారావు కు మాతృవియోగం కలిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున రెండు గంటలకు పరమదించారు. విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు కరకగూడెం మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రేగా కు మనోధైర్యం కల్పించారు. అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు,ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ, పినపాక మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ చందా లింగయ్య, ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఉమ్మడి జిల్లా డి సి సి బి డైరెక్టర్ తుల్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రేగాకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. అనంతరం సాగిన అంతిమయాత్రలో ప్రజలు నాయకులు తండోపతండాలుగా తరలి అంతిమయాత్రను భారీ గా తరలిరారు. తమ తల్లి అంతిమయాత్రకు విచ్చేసిన గ్రామ మండల జిల్లా రాష్ట్ర నాయకులకు మాజీ ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# కల్లూరులో గంజాయి విక్రయదారుల అరెస్ట్

కల్లూరు, జులై 09, ప్రభాతవార్త:

కల్లూరులోని లక్ష్మీపురం వెళ్ళే రహదారి సొసైటీ భవనం వెనుకాల చెరువు కట్ట వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండటంతో వాహన సైరన్ విని ఒక్కసారిగా కంగారుపడి రెండు బండ్లమీద పారిపోతుండగా పోలీస్ వారు వెంబడించి పట్టుకోగా అనంతరం వారిని విచారించగా షేక్ హమీద్ (కల్లూరు), షేక్ హబీబ్‌పాషా (మణుగూరు), మీడియం గోవిందు (మణుగూరు) అను ముగ్గురు గంజాయికి అలవాటు పడి గత కొంత కాలంగా ఒరిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లాకు చెందిన చందుగూడ గ్రామానికి వెళ్ళి అక్కడ సన్నీ అనే వ్యక్తి వద్ద ఒక కేజీ గంజాయి రూ. 3500లకు కొనుగోలు చేసి పంచుకొని కొంత మొత్తం వారు తాగడానికి ఉంచుకుని సేవిస్తూ మిగిలిన దాన్ని వారిలాగే గంజాయికు అలవాటు ఉన్న వారి స్నేహితులకు పరిచయం అయినవారికి చిన్న చిన్న పొలాలలో 200 నుంచి 300 వరకు అమ్మే వారిని కల్లూరుకు చెందిన హమీద్ స్నేహితుల్లో గంజాయి కొనడానికి సిద్ధంగా ఉండటంతో గంజాయిని పెద్ద మొత్తంలో తెచ్చి అమ్మి లాభాలు వస్తాయని ఆలోచించి గత పది రోజుల క్రితం గోవిందులు రెండు మోటార్ సైకిల్స్ పై ఒరిస్సా రాష్ట్రం నుంచి తెచ్చిన గంజాయి వారు ఇరువురు చెరో కిలో ప్యాకెట్ తీసుకున్నారు. హమీద్ వాటాగా వచ్చిన దానిని అతడి వద్ద తరచుగా గంజాయి తీసుకువెళ్ళ కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల పరిధిలో పరిచయసుతలైన వ్యక్తులకు అమ్ముతూ వ్యాపారం చేసేవాడు ఆ వ్యక్తిని అతని వద్ద ఉన్న ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు ఏసిపి రఘు, సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై హరితలు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. యువత గంజాయి బారిన పడకుండా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతను కోరారు.



# వరి వెదజల్లు సాగు విధానం రైతులకు లాభదాయకం

- కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామం లో పొలాలలో నేరుగా వరి వెదజ ల్లు సాగు విధానం పై రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి బుధవారం అవ గాహన కల్పించారు.దమ్ము చే యకుండా నేరుగా విత్తే వరి సా గు విధానంలో అనుసరించా ల్సిన మెలకువలపై పలు సూ చనలు ఆమె చేశారు.తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజ న్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని,సరైన దు క్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12 కిలోల విత్తనం చల్లు కోవాలని కోరారు.విత్తిన 48 గంటల లోపు పెండి మిథాలిన్ 1.2 లీటర్ల కలుపు మందును 200 లీ.నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. సాధారణంగా వానకాలం వ ర్షాలు వరి పంటకు సరిపోతా యి కానీ వారం రోజులు కన్నా ఎక్కువ ఉంటే నీటి తడుగులు ఇవ్వాల్సి ఉంటుందని అన్నా రు.కలుపు 2 నుంచి 4 ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫో మెన్+ ఇథాక్సి సల్ఫోరాన్ 90 గ్రాములు లేదా పెనాక్సులం + సైహలోఫాస్ బ్యూటైల్ 800 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవాలని,పిలక దశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువగెట్టాలని అన్నారు. ఆయా విధానం వల్ల ప్రయో జనాలు ఉన్నాయని తెలిపారు వానాకాలం వర్షాలను సద్విని యోగం చేసుకుని సకాలంలో వరి ని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.నారుమడి పెంచే ఖర్చు లేదు,నాటు వేయవలసి న అవసరం లేదని విత్తనం సగానికి సగం తగ్గించవచ్చని తద్వారా ఎకరాలకు ఏడు వేల రూపాయల వరకు ఆదా అవు తుందని తెలిపారు.నేరుగా విత్తు కున్నప్పుడు వరి వారం నుంచి పది రోజులు ముందుగా కోతకు వస్తుందని తెలిపారు. ఈ పద్ధతి కాలువలు,చెరువు లు కింద సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటాయని ఆమె వివరించారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్ ,రైతులు పబ్బతి నరసింహారావు,పబ్బ తి మల్లికాంబ,పబ్బతి సత్య నారాయణ తదితరులు పాల్గొ న్నారు.



# లేబర్ కోడ్స్ తో కార్మికుల హక్కులకు విఘాతం...

- ఎంపీడీవో, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేత
- సమ్మెతో ప్రయాణికులకు తప్పని తిప్పలు...

కొణిజర్ల జూలై 09 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ నూతన కార్మిక చట్టాలతో కార్మికుల హక్కులను కాలరాసి, విఘాతం సృష్టించి,కట్టు బానిసలుగా చేస్తున్నారని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా కొణిజర్ల మండల కేంద్రంలో అ ఖిలపక్ష,ప్రజాసంఘాల సిఐటియు, ఏఐటీయూసీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసి నిర్వహించారు. మండల కేంద్రమైన బస్వపురం రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహ సెంటర్ నుండి మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయాల వరకు బిజెపి కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్ట విధానాలను వ్యతిరేకించాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎంపీడీవో తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్టుబడిదారుల జేబులు నింపే ప్రయోజనాల కోసం గత కార్మిక చట్టాలను సవరించి, తుడిచిపెట్టి నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను తీసుకువచ్చిందని , ఇట్టి చట్టాల ద్వారా కార్మికుల హక్కులను కాలరాసి కట్టు బానిసలుగా చేస్తుందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టినారు.ఇలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలతో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని అమలుపరచడం వంటి దుర్మార్గపు చర్యలను కమ్యూనిస్ట్ పార్టీలు, ప్రజా సంఘాలు,కార్మిక కర్షక లోకం ఏకమై,నడుం బిగించి ప్రజా పోరాటాల ద్వారా వ్యతిరేకించి కార్మికులు, ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్ దేశ ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. ఇట్టి సమ్మెలో ఆటో యూనియన్లు పాల్గొనడంతో ఎక్కడికక్కడ ఆటోలు నిలిచిపోవడంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, యర్రా బాబు, దొండపాటి రమేష్, పావగంటి సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# రైలు కిందపడి మున్సిపల్ బిల్ కలెక్టర్ మృతి

- ఆర్థిక ఇబ్బందులే కారణమనీ ఫిర్యాదు

మధిర జూలై 9 ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న తాండ్ర అనిల్ కుమార్ (42) బుధవారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు మృతుడు రైల్వే స్టేషన్ సమీపంలోకి వచ్చి చాలాసేపు ప్లాట్ఫారంపై కూర్చొని ఫోన్ మాట్లాడినట్లు, ఈ క్రమంలో రైల్వే లైన్ మరమ్మత్తులు చేస్తున్న సిబ్బంది పలకరించగా పనిమీద వెళుతున్నట్లు తెలిపారని సమాచారం. ఈ క్రమంలోనే ఫోన్లో మాట్లాడుతూనే ముందుకు వెళ్లిన ఆయన కొద్దిసేపటి తర్వాత ట్రాక్పై వెళ్తున్న గూడ్స్ ట్రైన్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని గుర్తించారు. క్షణాల్లో జరిగిన ఈ సంఘటనపై నా ప్రాంతంలో ఉన్న వారందరూ దిగ్భ్రాంతులకు గురయ్యారని, ఈ విషయాన్ని తమకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, మృతుని వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చినట్లు రైల్వే జీఆర్పీ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వారు తెలిపారు. కాగా మృతునికి భార్య ఒక కొడుకు ఉన్నారు. మధిర మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనిల్ సౌమ్యనిగా అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉండేవాడని, ఆత్మహత్య చేసుకోవలసినంత సమస్యలు ఏమీ లేవని సహచరులు తెలిపారు. ఇతని ఆత్మహత్య విషయం మున్సిపల్ యంత్రాంగాన్ని కుటుంబ సభ్యులను ఆయనతో అనుబంధం సంబంధాలు ఉన్న వారిని దిగ్భ్రాంతికి గురి చేసింది.

# రేగులగండి చెరువులో సింగరేణి ఉద్యోగి గల్లంతు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :

మణుగూరు మండలం రేగులగండి చెరువులో బుధవారం సింగరేణి ఉద్యోగి గల్లతయ్యారు. మణుగూరు ఏరియా పీకేఓసీ–2లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్ సహ ఉద్యోగులతో కలిసి చెరువువద్ద విందు ఏర్పాటుచేసుకున్నారు. తర్వాత చెరువులో సరదాగా ఈతకొడుతుండగా అకస్మాత్తుగా గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, సింగరేణి రెస్క్యూ టీమ్, ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్‌లు గాలింపుచర్యలు చేపట్టాయి. ఈ సమాచారం తెలుసుకున్న అతని భార్య సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీగా విలపించారు. గల్లంతైన శ్రీనివాస్ ఇటీవలనే శ్రీరాంపూర్ ఏరియా నుంచి మణుగూరు ఏరియాకు వచ్చినట్లు ఏరియా అధికారులు తెలిపారు.



# నీటి కుంటలో పడి యువకుడు మృతి..



ఇల్లందు టౌన్, జూలై 9, ప్రభాతవార్త:

మండలంలోని ఇందిరానగర్ కు చెందిన ఇనపసప్పల కిరణ్ (25) బుధవారం మండలంలోని దండ గుండాల గ్రామ సమీపంలోని మడుగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. రోజువారి కూలి పనులు చేసుకునే కిరణ్ అతని స్నేహితులతో కలిసి అక్కడకు సరదాగా వెళ్ళాడు. మడుగులో దిగిన కిరణ్ కు ఈత రాకపోవడం ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నాడనీ స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లేబర్ కోడుల రద్దుకై కదం తొక్కిన కార్మిక లోకం

**-భద్రాచలం పట్టణంలో భారీ ప్రదర్శన**
**ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా**
**-లేబర్ కోడ్‌ల అమలును అడ్డుకుంటాం**
**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఇచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మె భద్రాచలం పట్టణంలో విజయవంతమైంది. లేబర్ కోడుల రద్దు కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. వందలాది మంది కార్మికులు భద్రాచలం పట్టణ పురవీధుల్లో మహా ప్రదర్శన నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మొదట అంబేద్కర్ సెంటర్ లో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి నర్సారెడ్డి మాట్లాడుతూ .. లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమరశీల కార్మిక పోరాటాల ద్వారా లేబర్ కోడులను అమలుకాకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేలాది మంది కార్మిక నాయకుల త్యాగాలు, కమ్యూనిస్టు ,వామపక్ష పార్టీలు చట్టసభల్లో ,బయటచేసినపోరాటం , స్వాతంత్ర ఉద్యమ త్యాగాల ఫలితంగానే ఈ చట్టాలు వచ్చాయన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వానికి అదే పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు, చేసిన పనికి వేతనం పొందే హక్కు ఇలా అన్ని రకాల హక్కులను లేబర్ కోడుల ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి పేర్కొన్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులను కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్మికులు సృష్టిస్తున్న సంపదను .మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే లేబర్ కోడ్ తెచ్చిందని విమర్శించారు. కార్మిక హక్కుల్ని హరించి కార్మికులను బలిపీఠం ఎక్కించే ఈ లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భద్రాచలం పట్టణ పురవీధుల్లో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు కదం తొక్కారు. ఆర్డీవో కార్యాలయం ధర్నా అనంతరం సమ్మె డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భద్రాచలం ఆర్డీవో అందజేయడం జరిగింది.

**-కార్మిక పోరుకు అండగా ఉంటాం**

**-వామపక్ష ,ప్రతిపక్ష పార్టీల మద్దతు**

లేబర్ కోడ్ ల రద్దు కోసం రైతులు ,కార్మికుల హక్కుల కోసం, కార్మిక సంఘాల నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి సిపియం,సిపిఐ,మాస్ లైన్ రాజకీయ పార్టీలు ,ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది .సమ్మె సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ,సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, మాస్ లైన్ పట్టణ నాయకులు మునిగల శివ ,టిఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు ,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ,డి సీతాలక్ష్మి, గిరిజన సంఘం జిల్లా నాయకురాలు సున్నం గంగ, సిఐటియు అనుబంధ రంగాల నాయకులు కొలగాని రమేష్ ఎస్కె జాకీర్ ,చంద్ర లీల, సావిత్రి ,అప్పారి రాము, వేణు ,అనుగోజు మధుసూదనా చారి, గుమ్మడి నాగరాజు, చంటి, రాజబాబు నరసమ్మ, రమణ ,సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు అజయ్ కుమార్ ,పెన్షనర్స్ యూనియన్ నాయకులు బంధు వెంకటేశ్వరరావు, సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్,, భూపేందర్ గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, సిఐటియు నాయకులు కాపుల రవి శివమ్మ ఐద్వా సీనియర్ నాయకులు ఎన్ లీలావతి ప్రజానాట్యమండలి నాయకురాలు గౌతమి సిఐటియు నాయకులు చుక్కా మాధవరావు లక్ష్మణ్ రామకృష్ణ ధనకొండ రాఘవయ్య టీఎన్జీవో మాజీ నాయకులు చల్లగుల్ల నాగేశ్వరరావు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన వివేక్‌రాం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల ఎంపీడీవోగా నంబూరి వివేక్‌రాం బుధవారం బాధ్యతలు చేపట్టారు.మహబూబాబాద్ జిల్లా నుంచి దంతాలపల్లి మండల ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈయన బదిలీలలో భాగంగా దుమ్ముగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వివేక్‌రామ్‌కు మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ... మండల అభివృద్ధికి తన పూర్తి కృషిని అర్పిస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేటట్లు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఉద్యోగుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.



## విద్యుత్ ఉద్యోగుల విధుల బహిష్కరణ, ధర్నా




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ ఆఫీస్ ప్రాంగణ ంలో టీజీపీఈ జేఏసీ ఆధ్వ ర్యంలో విద్యుత్ ఉద్యోగులు విధుల బహిష్కరణ, ధర్నా కార్యక్రమాన్ని భద్రాచలం డివిజన్‌కార్యాలయం ముందు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ డీఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలను ప్రయివేటికరించాలనే నిర్ణయాన్ని విరామించుకోవాలని అన్నారు. ఎన్‌సీసీవోఈఈఈ పిలుపు మేరకు జులై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని డివిజన్ ఆఫీసుల ఎదురుగా, సర్కిల్ ఆఫీసుల ఎదురుగా, పని బహిష్కరించి భోజన విరామ సమయం నందు నిరసన కార్యక్రమాలు (ధర్నా) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, ఐఎన్‌టీయూసీ 327,సీఐటీయూ,1104,ఓసీ,బీసీ,ఎస్సీ,ఎస్టీ అన్ని అసోసియేషన్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చకులు సిబ్బంది నిరసన

**-మద్దతు తెలిపిన శ్రీ కుసుమ హరినాథ్ బాబా పాలకమండలి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కార్యాలయం ముందు అర్చకులు మరియు సిబ్బంది నిరసన కార్యక్రమంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా పాలకమండలి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాలక మండలి చైర్మన్ యక్కటి శ్రీనివాసరావు, సభ్యులు తంబళ్ల కృష్ణార్జున రావులు మాట్లాడుతూ ... మంగళవారం పురుషోత్తపట్నం గ్రామంలో రామాలయంకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడే క్రమంలో ఆక్రమణదారులు దాడికి పాల్పడడం, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రమాదేవి మీద దాడిమూర్ఖత్వం అని, ఇలాంటి భౌతిక దాడులు పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు దాడిచేసిన వారి మీద ప్రోత్సహించిన వారి మీద కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా పాలకమండలి చైర్మన్ యక్కటి శ్రీనివాసు రావు, సభ్యులు తంబళ్ల కృష్ణార్జునరావు, పునుగుపాటి సీత, తంగేళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మాకు సమాచారం లేకనే స్పందించలేకపోయాం

**-చింతూరు ఏఎస్పీ పంకజ్‌కుమార్‌మీనా**



భద్రాచలం, ప్రభాతవార్త : ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పురుషోత్తంపట్నం గ్రామంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవి, దేవస్థాన ఉద్యోగులు మరియు పురుషోత్తంపట్నం గ్రామవాసులకు మధ్య జరిగిన దురదృష్టకర సంఘటన ఒకటి జరిగిందని, అందిన ఫిర్యాదు ఆధారంగా మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతూరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆఫీసర్ పంకజ్‌కుమార్‌మీనా బుధవారం ఎటపాక పోలీసు స్టేషన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... దురదృష్టకరం ఏమిటంటే, ఆలయ అధికారులు స్థానిక పోలీసులకు ముందుగానే సమాచారం ఇవ్వలేదని, ఫలితంగా పోలీసులు సకాలంలో స్పందించలేకపోయారని అన్నారు. ఈ సంఘటన గురించి మేము మా కౌంటర్ ఎస్పీ కొత్తగూడెం, భద్రాచలం ఏఎస్పీ భద్రాచలంలతో మాట్లాడడం జరిగిందని, భవిష్యత్తులో ఆలయ అధికారులు ప్రతిపాదించే ఏదైనా చర్యను శాంతిభద్రతల పరిస్థితిని కాపాడటానికి ఏపీ పోలీసులకు ముందుగానే తెలియజేయాలని కోరారు. ఇది అంతర్రాష్ట్ర సమస్య కాబట్టి, పురుషోత్తంపట్టణం గ్రామ నివాసితులు ఈ విషయంపై గతంలో ఇచ్చిన కోర్టు ఆదేశాన్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సమావేశంలో ఎటపాక సీఐ కన్నప్పరాజు, ఎస్సై అప్పలరాజు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పిఆర్‌టియు టీఎస్ దుమ్ము గూడెం మండల శాఖ అధ్యక్ష ప్ర ధాన కార్యదర్శులు గా డి.శ్రీనివాస రావు, బి.మల్లి కార్జున రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి నరసయ్య, సిహెచ్ ప్రభాకర్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశంబాబు కార్యక్రమంలో ఏవి సీతారాం,ఎం సత్యదాస్, కళావతి, భాస్కర్, కిషన్, కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఐటీసీ పీఎస్‌పీడీ కార్మిక సంఘాల నిరసన



సారపాక, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ , నాలుగు లేబర్ కోడులను అమలు చేయాలని చూస్తున్న కారణంగా నిరసనగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు బుధవారం సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు మద్దతుగా ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం నందు గుర్తింపు సంఘం టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు ( బీఎంఎస్ మినహా ) కార్మికులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కనకమెడల హరిప్రసాద్ , గాదె రామకోటిరెడ్డి, జీవన్ రెడ్డి , ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, బీఆర్‌టీయూ మిత్రపక్షాల నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, ప్రవీణ్, టీఈయూ నాయకులు సింగమనేని ప్రసాద్, తన్నీరు వెంకటేశ్వర్లు , కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థానం ఈవోపై దాడి హేయమైన చర్య -బీజేపీ



చర్ల, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ . జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహి మ్ అధ్యక్షతన మండల కార్యాలయం నందు జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ.. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవిపై పురుషోత్త పట్టణంలో దేవస్థానం భూమిలో కొంతమంది ఆక్రమణదారులు, అరాచకవాదులు కలిసి చేసిన భౌతిక దాడి హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. గతంలో కూడా ఒకసారి ఈవో రమాదేవిపై మరియు ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని, ఇలాంటి దాడిని తీవ్రంగా ఖండిస్తోందని, కావున వెంటనే ఈ చర్యలు పాల్పడిన అరాచకవాదులను శిక్షించాలని రమాదేవి ఆరోగ్యంపై తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, కార్యదర్శులు ముత్తవరపు శ్రీనివాసు చారి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 12 సబ్స్టేషన్లు..

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త:

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో 12 (అశ్వారావుపేట మండలంలో అశ్వారావుపేట, కావడిగుండ్ల, తిరుమలకుంట, దమ్మపేట మండలంలో అచ్యుతాపురం, పార్కలగండి, కరకగూడెం మండలంలో పద్మాపురం(అనంతారం), టేకులపల్లి మండలంలో ముత్యాలంపాడు, పాల్వంచ మండలంలో ।దీవీది, శ్రీనివాసకాలనీ, పాండురంగాపురం, భద్రాచలం మండలంలో ఐ.టి.డి.ఎ. మరియు జూలూరుపాడు మండలంలో కాకర్ల గ్రామాలలో ) సబ్ స్టేషన్లు రూ. 31 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు అయ్యాయని, పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని జి.మహేందర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు. కొత్తగా 4 (గుండాల మండలంలో ముత్తాపురం, బూర్గంపాడు మండలంలో ముసలిమడుగు, దుమ్ముగూడెం మండలంలో సీతారామపురం, ఇల్లందు మండలంలో రొంపేడు) సబ్ స్టేషన్లు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు అయ్యాయి. డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని. సమర్ధవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు. పొడవాటి ఫీడర్లు ఉండవని, ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు. ఉన్న సబ్‌స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు. నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్‌స్టేషన్లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్‌స్టేషన్లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో శీదితిదీతి అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని, రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని, విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కొత్తగూడెం న్యాయవాదుల విధుల బహిష్కరణ

కొత్తగూడెం లీగల్, జూలై 9 ప్రభాతవార్త:






దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాలు బుధవారం నిర్వహించిన సమ్మెకు మద్దతుగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల సర్వసభ్య అత్యవసర సమావేశం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... ప్రజలకు వ్యతిరేకంగా తీసుకువచ్చే ఏ విధమైన చట్టాన్నైనా న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని, న్యాయవాదులపై సమాజ పట్ల పెద్ద బాధ్యత ఉందని చెప్పారు. న్యాయవాదులు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వారిలో ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, ఉప కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి రీ. చిన్న కృష్ణ, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, గ్రంథాలయ కార్యదర్శి ప్రసాద్, మహిళా కార్యదర్శి అడపాల పార్వతి పాల్గొన్నారు. అలాగే, పలువురు సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు సమావేశంలో పాల్గొని తమ మద్దతును వ్యక్తం చేశారు.

## రేగా మాతృమూర్తి మృతికి కాపు దంపతుల సంతాపం

కొత్తగూడెం టౌన్, జూలై 9 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా లక్ష్మీ నరసమ్మ(90) బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరకగూడెం మండలం కుర్నపల్లి గ్రామానికి వెళ్లి రేగా లక్ష్మీ నరసమ్మ పార్థివదేహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, షణ్ముక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపిన జేఏసి నాయకులు

రుద్రంపూర్, జూలై9 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో దేశవ్యాప్తగా ఒక రోజు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు,వారికి జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందు న నిరసనగా అన్ని యూనియన్ల అధినాయక త్వం సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన ఒక్కరోజు సమ్మె లో పాల్గొనీ విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది,అన్ని యూనియన్లు ఐఎన్టీయుసీ, ఏఐటీయుసీ, సీఐటీయు, టీబీజీకేఎస్, ఐఎఫ్టీయు పాల్గొని, అందరి సహాయ సహకారాలతో దేశ వ్యాప్తం గా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేసిన అన్ని యూనియన్ల నాయకులకు, సెంట్రల్ నాయకులకు,బ్రాంచ్ నాయకులకు, ఫిట్ కార్యదర్శిలకు, ఆల్ మైన్స్, సేఫ్టీ,టెంపుల్, కమిటీ మెంబర్స్ లకు కార్యకర్తలకు, ఉద్యోగులకు, డిఎల్ఆర్ కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సమ్మె విజయవంతం అయిందంటే ముఖ్యంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్ల లో చేయు ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు, వారికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేసిన కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

## సమ్మెను జయప్రదం చేసిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు

**- కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు ఈ సమ్మెతో కలగాలి**

**- టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ**

కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త:



దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేసిన కార్మికులందరికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం నాడు జరిగిన సమ్మె 100 విజయవంతం ఆయన సందర్భంగా అన్ని యూనియన్ల జేఏసీ ధర్నాలో కాపుకృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలని చెప్పారు. 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ సెక్రటరీలు, అశోక్, శివ, రవి వర్మ,, తిరుపతి,పిట్ సెక్రెటరీలు, సూరజ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, అశోక్, అరుణ్,జైపాల్, అమరేందర్, అనుదీప్, అసిస్టెంట్ సెక్రటరీలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల భారత్ బంద్ విజయవంతం

**- కార్మిక వ్యతిరేక చట్టాలు వెంటనే రద్దు చేయాలి**

**- ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు**

**- కార్మికుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం**

చంద్రుగొండ ప్రభాతవార్త :




కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బంద్ లో చంద్రుగొండ మండల అఖిలపక్ష పార్టీ నాయకుల పాల్గొని బందును విజయవంతం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, దేశ వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు, వాటి అనుబంధ సంస్థలు ఈ బంద్ కు పిలుపునిచ్చాయి అందులో భాగంగా. చంద్రుగొండ లో నిర్వహించిన భారత్ బంద్ లో అఖిలపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, టిడిపి, ఐఎన్.టి.యు.సి, ఏ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యుసి, ఆటో కార్మికులు, ఆశా కార్యకర్తలు, హమాలీ వర్కర్స్ యూనియన్, కాంట్రాక్టు ఉద్యోగులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక చట్టాల వల్ల రైతులకు మద్దతు ధర, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు పద్ధతిలో శ్రామిక శక్తి నియామకం, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, సామాజిక రంగాలైన విద్య, ఆరోగ్యంపై బడ్జెట్ తగ్గించడం, కార్మిక చట్టాలను సవరించడం, కార్మికు లకు సమ్మె చేసే హక్కులను పరిమితం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్లను తీసుకురావాలని ప్రయత్నిస్తోందని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రైవేట్ రంగంలో కార్మికుల పరిస్థితులు దిగజారుతున్నందుకు నిరసనగా ఈ సమ్మె చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం సమర్పించిన 17 డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# హైడ్రా తరహాలో పాల్వంచ భూములను రక్షణ కావాలి...

- కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు, చెరువులు
- రాజకీయ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులే కబ్జా కోరలు
- జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ కరువు
- కబ్జాకోరులపై చర్యలు తీసుకోవాలన్న పట్టణ ప్రజలు

**పాల్వంచ, జూలై 9 ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ప్రభుత్వ భూములు, చెరువులను ప్రభుత్వ అధికారుల పరిరక్షణ లోపంతో కబ్జాకు గురవుతున్న సంఘటనలు అనేకం. మండల వ్యాప్తంగా అనేక చెరువు భూములు,ప్రభుత్వ భూములు,ఫారెస్ట్ భూములు కొంత మంది బడా వ్యాపారస్తుల చేతులలో బంధీ అయ్యి ఉన్నాయి..వాటిని పరిరక్షించే బాధ్యత ఇక్కడ అధికారులకు లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.గతంలో ఎన్నో చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్లి తలమునకలవుతున్నాయి అని అనేక పత్రికల్లో వార్తలు వచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి హైదరాబాద్ కేంద్రంగా హైడ్రా ను తీసుకు వచ్చి అక్రమ కట్టడాలను కూల్చి వేస్తూ ప్రజలకు ఒక భరోసా కల్పించింది.అదేతరహాలో రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని ప్రభుత్వ చెరువు భూములను పరిరక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు..పాల్వంచ విషయానికి వస్తే 444,817,999అదేవిధంగా రాతి చెరువు,చింతల చెరువు, మేడికుంట చెరువు ఇంకా మిగిలి ఉన్న చెరువులలోనే కాకుండా రిజర్వ్ ఫారెస్ట్ భూములు శ్రీనివాస కాలనీ వైపు ఉన్న భూములను కూడా కబ్జా చేసి కొంతమంది బడా బాబులు పబ్బం గడుపుతున్నారు.ఆ భూముల్లో వెంచర్లు వేసి మరీ అమాయక ప్రజలకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు..కావున ప్రభుత్వం వీటన్నింటిపై దృష్టిసారించి విలువైన ప్రభుత్వ భూములను కాపాడటమే కాక అమాయక ప్రజలను వీరి బారి నుండి త్వరితగతిన కాపాడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు మరియు చెరువులను కబ్జా చేసే వ్యక్తుల్లో రాజకీయ నాయకులు ఉండటం కోసమెరుపు వారికున్న అధికార బలంతో రెవెన్యూ అధికారులను సైతం బెదిరించి సర్వే నెంబర్లను మార్చి దొంగ డాక్యుమెంట్స్ సృష్టిస్తున్నారు. కబ్జా చేసిన భూముల్లో వెంచర్లు వేస్తూ దొంగ డాక్యుమెంట్స్ తో వారికి రిజిస్ట్రేషన్ చేస్తూ పట్టణ ప్రజలను మోసాలకు గురి చేస్తున్నారు ఉదాహరణకు ఒక ఆరు ఎకరాలు భూమి కబ్జా చేసి దాన్నే 14 ఎకరాల వెంచర్ వేసి దొంగ సర్వే నెంబర్లతో పట్టణ ప్రజలకు అండగడుతున్నారు చెరువు భూముల్లో సర్వే చేపట్టి మొత్తం భూమిని వెలికి తీసి కబ్జా కోరులపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు అభిప్రాయపడ్డారు. పాల్వంచ లో ఉన్న దాదాపు అన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయి అనడంలో ఎటువంటి సందేహమూ లేదు.చెరువుల పేర్లు మర్చి పోయి చాలా కాలం అయ్యింది అని ఆ చెరువు భూముల్లో ఊరు పేర్లు వెలసాయని స్థానికులు అంటున్నారు.ఇంతలా కబ్జాలకు పాల్పడుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రాలు విభజన జరుగుతున్నాయి జిల్లాలు మండలాలు గ్రామపంచాయితీ మారుతున్నాయి కానీ కబ్జాకోరుల తీరులో మాత్రం మార్పు కనపడడం లేదు అవినీతి అధికారులు వారికి అండగా ఉన్నంత కాలం వారి ఆగడాలు ఆగవని ప్రజలు వాపోతున్నారు. కొంతమంది బడా బాబులు వారి కబ్జాలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న తీరు అంతా ఇంతా కాదు ఏప్రభుత్వం అధికారంలో ఉంటే ఆప్రభుత్వ మంత్రులను కుటుంబ సభ్యులను ఇండ్లకు పిలిపించుకొని తమ ఉనికి చాటుకుంటున్న తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రెవిన్యూ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి కావున పాల్వంచ పై ప్రత్యేక దృష్టి సారించి మొత్తం ప్రభుత్వ,చెరువు,ఫారెస్ట్ భూములను సర్వే చేపించి అక్రమంగా బై నెంబర్లతో పట్టాలు పొందిన వాటిని గుర్తించి వెలికితీస్తే వేలకోట్ల విలువైన భూములను పరిరక్షించిన వాళ్ళు అవుతారని వేడుకుంటున్నారు.




# రేగా నర్సమ్మ మృతికి సంతాపం

**పాల్వంచ టౌన్, జూలై 9 ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గౌరవ రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నరసమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. వారి స్వగ్రామం సమత్ బట్టుపల్లి గ్రామం, కరకగూడెం లో గల వారి నివాసానికి పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కూరెల్లి మురళీ మోహన్ తదితరులు వెళ్లి రేగా నరసమ్మ గారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి రేగా కాంతారావు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది.

# మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలి

- ములకలపల్లిలో కార్మిక వర్గం ఎర్ర దండు కవాతు

**ములకలపల్లి జూలై 9 ప్రభాతవార్త :**




బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి.యూసుఫ్ లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి కార్మికుల కడుపు గొట్టే ప్రయత్నం చేస్తుందని కార్మికులు శ్రమను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దార దత్తం శేష అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, యాజమాన్యం దగ్గర బేరసారాల హక్కు, వేతన పెంపుకు కోల్పోయే పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. 29 కార్మిక చట్టాలు రక్షణ కొరకు కార్మిక వర్గం నిత్యం ఐక్య పోరాటాలలో కార్మికులు పాల్గొనాలని అన్నారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను అన్యాయం చేసేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని బిజెపి విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు అయితే భవన నిర్మాణ కార్మికులు తీవ్ర నష్టం జరుగుతుందని పాత కార్మిక చట్టాలను హక్కులను పరిరక్షించేందుకు కార్మికులు ఉద్యామించాలని అన్నారు. స్కీ వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు పెట్టుబడి దారి బడా కార్పొరేట్ దారులకు అనుకూలంగా వ్యవహరించే విధంగా ఉన్నాయని శ్రామికుల కష్టం చెమట చుక్క రక్తపు బొట్టు ను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలను మార్చుతున్నారని కార్మికుల పొట్టా గొట్టే లేబర్ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాజ్యాంగ ప్రాథమిక హక్కులను లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు నడుం బిగించి ఫాసిస్టు ప్రభుత్వం పై పోరుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నార. బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10 పని గంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి రక్షణ గా ఉన్న29 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బ ధనలక్ష్మి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే జబ్బర్, సిఐటియు నాయకులు గంటా శ్రీనివాసరావు, ఒరుగంటి శ్రీను, పుల్లరావు, బుగ్గా వెంకట నర్సమ్మ, బుగ్గారపు సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడీ నాయకులు నారం సునీత, పువ్వాల శోభారాణి, బైటి మాధవి, పసులేటి శివ లక్ష్మీ, గద్దల మహేష్, పుష్పవతి, పుల్లారావు, వెంకన్న, దాసుల కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్మికులే కాపాడుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య

**ఆళ్లపల్లి జూలై 09 ప్రభాతవార్త:**




కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రభుత్వ పరిశ్రమలను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేటర్లకు కట్టబెట్టి కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం పై కార్మిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులదేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు కొమరం హనుమంతు ఏఐటియుసి మండల అధ్యక్షులు పూణే సుజాత ప్రధాన కార్యదర్శి కుంట సహదేవ్ జిల్లా సహాయ కార్యదర్శి అంగన్వాడి ఆశాలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్డిసి కార్యాలయంలో వనమహోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**



వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవి పల్లి లోని ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య మొక్కలు నాటారు. ఫారెస్ట్ అధికారులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమ్మరాజు విజయ్, షేక్ చాంద్,బాలు, జల్లారపు నాగేశ్వరరావు, లింగ్యా నాయక్,అబ్దుల్లా,పాల్వంచ యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, జమ్ముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 100శాతం సబ్సిడీతో ఉద్యానవన పంటలు వేసుకోవచ్చు : ఎంపీడీవో

**ములకలపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలోని రైతులు ఉపాధిహామీ పథకం ద్వారా 100శాతం సబ్సిడీతో ఉద్యానవన పంటలు సాగుచేసుకోవచ్చని ఎంపీడీవో ఎస్.సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఆయిల్పాం, మామిడి, జీడిమామిడి, నిమ్మ, మునగమొక్కలు సాగుచేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సార్వత్రిక సమ్మె పెద్ద గుణపాఠం

- బోనకల్‌లో విజయవంతం అయిన సార్వత్రిక సమ్మె

- భారీగా పాల్గొన్న కార్మికులు, వివిధ పార్టీల నాయకులు

బోనకల్, ప్రభాతవార్త :





కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె బోనకల్ మండలంలో గ్రాండ్ సక్సెస్ అయింది. మండలం మొత్తం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు షాపులు పాఠశాలలో పూర్తిగా బంద్ అయ్యాయి. సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఏఐటీయూసీ, టిడిపి, కాంగ్రెస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ఉదయం 8 గంటలకే స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు. వివిధ గ్రామాల నుంచి ఆయా పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి చేరుకున్నారు. అయితే మండల కేంద్రంలో ఎన్నడూ లేని విధంగా ముందుగానే అన్ని షాపులు, హోటల్లు పూర్తిగా బంద్ అయ్యాయి. ఎక్కడ చూసినా ఏ ఒక్క షాపు తెలుసుకోలేదు. ఈ సమ్మెలో ఆటోలు పూర్తిగా బంద్ అయ్యాయి. ఉదయం 9 గంటల సమయంలో ఖమ్మం నుంచి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సును స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో 11 గంటల వరకు నిలిపివేశారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకు స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుంచి బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్తు కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సమ్మె సందర్భంగా కొంత మంది ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులను బయటకు పంపించి, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలకు తాళాలు వేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనే అధికారులను బయటకు పంపించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆయా గ్రామాల సిపిఎం నాయకులు పూర్తిగా బంద్ చేయించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా బంద్ కావడం విశేషం. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ముత్తారపు గిరి ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత బి ఆర్ ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బోనకల్, ఖమ్మం ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు బోయినపల్లి పున్నయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె విజయవంతంగా ముగియటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడిదారీ వర్గాలకు ఉపయోగపడే చట్టాలను అమలు చేయడం తాము సహించేది లేదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని ఉధృతమైన పోరాటాలు చేయనున్నట్లు వారు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం వివిధ రూపాలలో కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, ఏడునూతల లక్ష్మణరావు, తుళ్లూరు రమేష్, కొంగర గోపి, గుడిపూడి వెంకటేశ్వర్లు, నిమ్మల రామారావు, నీలకంఠం రాము, గుగులోతు నరేష్, పిల్లలమర్రి వెంకట అప్పారావు, పెద్దపోలు కోటేశ్వరరావు, మంద వీరభద్రం, బూర్గుల అప్పాచారి, ఆశా కార్యకర్తలు రామన సరోజినీ, ఇరుగు యశోద, గంగుల విజయలక్ష్మి, మరీదు లీలా కుమారి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి బంధం గోవర్ధన్, సిపిఐ నాయకులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, టిడిపి నాయకులు మైనేని రవికుమార్, బంధం అనిల్ కుమార్, మరీదు బరకయ్య, అంగన్వాడి కార్యకర్తలు రాయల విజయలక్ష్మి, రామన సునీత, కొనకళ్ళ లక్ష్మి, సిఐటియు నాయకులు నోముల వెంకటేశ్వరరావు, గుంటి శ్రీను, ఐద్వా నాయకురాలు నల్లమోతు వాని, బంధం వెంకటరాజ్యం, గుద్దురి ఉమ, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు యూనియన్ నాయకులు మరీదు పుల్లయ్య, అంతోటి రమేష్, మల్లాది లింగయ్య, పూజల శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు ఉంగుటూరు రమేష్, గార్లపాటి సుధాకర్, వేములూరి శ్రీనివాసచారి, మేడా రాంబాబు, బొడ్డుపల్లి శ్రీహరి కాంగ్రెస్ నాయకులు నిమ్మతోట జనప్రియ కుమార్, అంతోటి వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మేకల శరత్ బాబు ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయికుమార్, వల్లంకొండ సుశాంత్, సాదం గోపాలరావు, కెవిపిఎస్ నాయకులు కర్లకుంట నరేష్ ఏసుపోగు బాబు, వివిధ గ్రామాల నుంచి సిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు, సిఐటియు, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టు బానిసలుగా మార్చడమే లేబర్ కోడ్ లు

- సమ్మెతో మోదీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

- జీవో 282ను వెంటనే ఉపసంహరించుకోవాలి

- పలు ప్రజా సంఘాలతో ర్యాలీ సమ్మె విజయవంతం

- తహసిల్దార్‌కి షరతులతో కూడిన వినతిపత్రం

జూన్ 9 ప్రభాతవార్త ఎర్రుపాలెం:




మండల కేంద్రం ఎర్రుపాలెం లో అఖిలభారత సార్వత్రిక సమ్మె దేశ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకేనని లేబర్ కోడ్ ల వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు. అంగన్వాడి,ఆశా, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రైతు సంఘం వృత్తి సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ సిఐటియు తదితర రంగాలకు సంబంధించిన అసంఘటిత కార్మికులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. మండల కేంద్రమైన రింగ్ సెంటర్ నందు సమ్మెను చేపట్టారు. అక్కడి నుండి గాంధీ బొమ్మ సెంటర్ రైల్వే స్టేషన్ మీదగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద 10 గంటల పని విధానానికి సంబంధించిన జీవో నెంబర్ 282 తక్షణమే రద్దు చేయాలని నినదించారు.అనంతరం తహసిల్దార్ మన్నే ఉషా శారద కు షరతుకులతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు సగుర్తి సంజీవరావు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తుందని కార్మికుల సంక్షేమపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశాన్ని విధ్వంసకర పాలన నుండి ప్రజలను రక్షించడానికి సార్వత్రిక సమ్మె గొప్ప శక్తినిస్తుందని కార్మిక సంఘాలు మునుముందు జరగబోయే పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్మికుల హక్కులను సాధించేందుకు ప్రతి కార్మికుడు కంకణం కట్టుకొని ముందుకు కొనసాగాలని అప్పుడే ప్రభుత్వాలు కార్మిక లోకానికి తలవంచుతాయని అసంఘటిత కార్మికుల ఒక్కటై చేయి చేయి కలుపుకుంటూ కథన రంగంలో కదం తొక్కాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల యూనియన్ నాయకులు అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణకుమారి, మాధవి, ఆశ కార్యకర్తల నాయకులు సుధారాణి మధ్యాహ్న భోజన నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు గంతాల నాగేశ్వరరావు, రవీంద్ర వృత్తి సంఘాల జిల్లా నాయకులు గౌర్రాజు రాములు పలు సంఘాల నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య,నాగులవంచ వెంకట్రామయ్య, దూద్నిగ బసవయ్య, బేతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

- నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు

- తెరుచుకొని వర్తక వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు

మధిర ప్రభాతవార్త, మే 09 :



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ నల్ల చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఐక్యవేదికగా ఇచ్చిన పిలుపుకు మదిర డివిజన్లో విశేష స్పందన లభించింది. ముందస్తుగా వామపక్ష అనుబంధ కార్మిక సంఘాలు ఆయన సిపిఐ సిపిఎం సిఐటియు ఏఐటియుసి కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టియుసి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం టిఎన్టియుసి ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వం తీసుకు వచ్చిన నల్ల చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు బంద్కు సహకరించాలని కోరిన నేపథ్యంలో బుధవారం వర్తక వ్యాపార వర్గాలు బందును పాటించాయి. విద్యా సంస్థలు సెలవులు ప్రకటించడంతో అవి మూతపడ్డాయి. మధిర ఆర్టీసీ డిపో నుండి బుధవారం తెల్లవారుజాము నుండి వివిధ ప్రాంతాలకు బయలుదేర వలసిన సర్వీసులు నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి ప్రయాణించే ఆటోలు ఆ కార్మిక సంఘాల పిలుపుతో సమ్మెలో పాల్గొన్నాయి. సమ్మె పిలుపులో భాగంగా కార్మిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంతం నుండి ప్రధాన వీధుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు చేరింది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా నాయకులు శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మిక రంగానికి సంబంధించి వాళ్ళ హక్కులను హరింపజేసే విధంగా పరిభారాన్ని పెంపొందించే విధంగా ఉన్నాయని, కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు గొంతు ఎత్తే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా కార్మిక చట్టాలను అమలు చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కార్మికుల సంఘాలను లేకుండా చేయాలనే దుర్మార్గపు ఆలోచన అమలు కాబోనియమని అన్నారు. ప్రతి ఒక సంఘటిత సంఘటిత కార్మికుని హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు పోరాటానికి సిద్ధమయ్యాయని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే చేసిన చట్టాలను ఉపసంహరించుకొని దేశవ్యాప్త పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల ప్రయోజనాలకు మెరుగుపరిచే విధంగా నూతన చట్టాల రూపకల్పన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానం అధికారులే దౌర్జన్యం చేశారు

**-చట్టాలను ఉల్లఘించి వివాదానికి పాల్పడ్డారు**
**-పురుషోత్తపట్నం వాసులు**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అధికారులే దౌర్జన్యం చేశారని, చట్టాలను ఉల్లఘించి వివాదాలకు పాల్పడ్డారని పురుషోత్తపట్నం వాసులు ఆరోపించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో గల భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్న సమాచారంతో దేవస్థానం అధికారులు సంఘటన ప్రదేశానికి వెళ్ళగా అక్కడ జరిగిన ఉద్రిక్తత వాతావరణం దృష్ట్యా పురుషోత్తపట్నం గ్రామస్తులు బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ... చట్టాలు అందరికి వర్తిస్తాయని హై కోర్టు ఉత్తర్వులు దేవస్థానంకు అనుకూలంగా ఉంటే స్థానిక అధికారులు, పోలీసులను ఆశ్రయించి ఆక్రమణలను అడ్డుకోవాలని, అంతేకానీ దేవస్థానం అర్చకులు, ఉద్యోగులు, పరిసర ప్రాంత ప్రజలను, ప్రైవేటు వ్యక్తులను తీసుకుని వచ్చి వివాదానికి తెర లేపడం సరైంది కాదని అన్నారు. ఎటువంటి ఆధారం లేని పుల్లమ్మ అనే మహిళ గత 40 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురవ్వడంతో తక్షణ సహాయం కింద స్థానిక తహసిల్దార్ రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, రెండు సంవత్సరాలు ఒక తాటాకు పందిరి వేసుకుని నివాసం ఉంటుందని, ఆ స్థలంలో రెండు గదుల రేకుల షెడ్డు ఇండ్లు నిర్మించుకుంటుంటే హుటా హుటిన వచ్చి పిల్లర్లను కోస్తూ అడ్డువచ్చిన పుల్లమ్మను నెట్టివేశారని, ఒక అధికారి స్థాయిలో ఉండి ఇటువంటి దౌర్జన్యాయానికి పాల్పడడం బాధాకరమని, కాలనీ వాసులుగా మీ దౌర్జన్యాన్ని ఆపాలని చూసాం తప్ప దాడికి పాల్పడలేదని, మీరే నాటకీయ కోణంలో దాడి చేశారని ఆరోపిస్తూ బధనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి దాడులను ఖండిస్తున్నామని, చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు.

# అక్కడ ఆపమన్నా..ఆగని బస్సు..!!

- -ఆపమంటే సిబ్బంది కస్సుబుస్సు
- -తక్షణమే రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డు పెట్టాలి
- -నిత్యం ఇబ్బందులు పడుతున్న రోగులు, సహాయకులు
- -పీహెచ్ సీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని ఆవేదన
- -ఆసుపత్రి వద్ద ఆపమన్నా ఆపని డ్రైవర్లు
- -కూసుమంచి బస్టాప్ వద్దే ఆపుతున్న బస్సులు
- -స్టాప్ లేదు మేము ఆపం అంటున్న ఆర్టీసీ సిబ్బంది
- -లోక్యాతండ, కోక్యాతండ గ్రామస్తులకు తప్పని తప్పలు
- -బస్ స్టాప్ ఇవ్వాలని వేడుకుంటున్న ఆయా గ్రామాల ప్రజలు



కూసుమంచి, జులై 9 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలోని కోక్యాతండ, లోక్యాతండా గ్రామాల ప్రజలు ఖమ్మంనుంచి వస్తుంటే కూసుమంచి మండల కేంద్రంలోని వారి గ్రామాలకు వెళ్లే రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారివారి గ్రామాలకు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద బస్సులు ఆపకుండా కూసుమంచి బస్టాప్ వద్ద ఆపడంతో సుదూర ప్రాంతాలనుంచి ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలేరు, నాయకన్ గూడెం నుంచి వచ్చినా తిప్పలే...మండలకేంద్రంలోని పాలేరు, నాయకన్ గూడెం, ఈశ్వరమాదారం, ఎర్రగడ్డతండా, తదితర గ్రామాల ప్రజలు పాలేరు, నాయకన్ గూడెం చేరుకుని బస్సుల్లో కూసుమంచి ఆసుపత్రికి రావాలంటే నానా తిప్పలు పడాల్సిన పరిస్థితి. కూసుమంచి బస్టాప్ వద్దే బస్సులు ఆపడంతో ఆసుపత్రికి రావాల్సిన రోగులు, బంధువులు ఎండైనా, వానైనా పాదయాత్ర చేయాల్సిందే. బస్సు డ్రైవర్లను, కండక్టర్లను ఆసుపత్రివద్ద ఆపమని అడిగినా స్టాప్ లేదని చెప్పి, కూసుమంచి కేంద్రంలోనే దింపుతుండడంతో వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది బాధితులే..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బందికీ ఈ తిప్పలు తప్పడంలేదు. కూసుమంచి ఆరోగ్య కేంద్రంలో హోమియో దవాఖాన కలిసి ఉంటాయి. రెండు కేంద్రాల సిబ్బంది కూసుమంచి విధులకు హాజరవుతూ ఉంటారు. ఆసుపత్రి వద్ద ఆపమన్నా ఆర్టీసీ సిబ్బంది పలుమార్లు తగాదాలు దిగిన సందర్భాలూ లేకపోలేదని మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఓ మహిళా ఉద్యోగి నాయకన్ గూడెంనుంచి కూసుమంచి ఆసుపత్రికి వస్తూ కూసుమంచి టికెట్ తీసుకుంటూ, ఆసుపత్రి వద్ద ఆపాలని కోరగా, కండక్టర్ ఆసుపత్రి వద్ద ఆగదు.. కూసుమంచి సెంటర్లోనే ఆగుతుంది. అక్కడే దిగండి అని దబాయించాడు. ఆసుపత్రిలో సిబ్బంది నేను, సెంటర్ నుంచి మరలా నడిచి వెళ్లాల్సివస్తుంది, ఆసుపత్రి వద్ద స్టాప్ లేకుంటే చేగొమ్మ టికెట్ ఇవ్వండి, నన్ను ఆసుపత్రి వద్ద దించండి సార్ అని చేగొమ్మ టికెట్ తీసుకుంది. బస్సు కూసుమంచి వచ్చిన తరువాత సదరు ఉద్యోగిని ఆసుపత్రి వద్ద బస్సు ఆపమంటే...మీరు చేగొమ్మ టికెట్ తీసుకున్నారు చేగొమ్మ దగ్గర ఆపుతానని వ్యంగంగా సమాధానం చెప్పడమే కాకుండా డ్రైవర్ కు బస్సు ఆసుపత్రి వద్ద ఆపొద్దు అని సలహా ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని సదరు ఉద్యోగిని వాపోయింది. బస్సు ఆపకుండా వెళుతుంటే సదరు ఉద్యోగిని బిగ్గరగా అరవగా ఆసుపత్రి దాటి సమీప సోనియా నగర్ వద్ద బస్సు ఆపి సదరు ఉద్యోగినీని అవమానపర్చారని ఆమె వాపోయారు. తక్షణమే రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డు పెట్టాలి..ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బస్ స్టాప్ పకడ్బందీగా అమలు చేయాలని, ఖమ్మంనుంచి వస్తున్నా, పాలేరువైపు నుంచి వస్తున్నా ఆసుపత్రి వద్ద బస్సులు ఆపాలని మండల ప్రజలు, రోగులు, ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.




# మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన

**-మండలాల వారీగా ఆధార్ క్యాంపులు**
**-అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**



కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త: కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించిన మెగా క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపు కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆదార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ, సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులు ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 23 మండలాల్లో వేర్వేరు తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.



**జూలై 10, 11 తేదీలలో:**

కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జులూరు పాడు, చంద్రుగొండ మండలాలకు కలెక్టర్ కార్యాలయంలోని నవభారత్ హాలులో ఆధార్ సేవలు అందించనున్నారు.

**జూలై 14, 15, 16 తేదీలలో :**

భద్రాచలం, బుర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో, యెల్లందు, టెకులపల్లి, అల్లాపల్లి, గుండాల మండలాలకు యెల్లందు మున్సిపల్ కార్యాలయంలో క్యాంపులు జరుగుతాయి.

**జూలై 15, 16, 17 తేదీలలో :**

దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయంలో దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు ఆస్వారాపేట మండలాలకు, మణుగూరు ఎంపీడీఓ కార్యాలయంలో మణుగూరు, ఆస్వాపురం, పినపాక మరియు కారకగూడెం మండలాలకు క్యాంపులు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో అవసరానికి తగిన విధంగా ఆధార్ కిట్లు అందుబాటులో ఉంచి వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రజలు ఆధార్ సమస్యలను పరిష్కరించుకునే వరకు నిరంతరంగా ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యు ఐ డి ఐ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సాభన్, జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభం

**-ప్రారంభించిన విద్యుత్ ఎస్ఈఈ**

సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త : సత్తుపల్లి విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో వేఎంసురు,పెనుబెల్లి, మండలాల్లో కోటి యాభై లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు సత్తుపల్లి డి ఈ ఈ ఎల్ రాములు ఆధ్వర్యంలో ఖమ్మం విద్యుత్తు సూపరింటెండెంట్ ఇంజనీర్( ఎస్ఈఈ) ఈ శ్రీనివాసచారి, బుధవారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. విద్యు త్ శాఖ సీఎం డి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పెరుగుతున్న విద్యుత్తు లోడు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన నిరంతరాయమైన విద్యుత్తు సరఫరా చేయుటకు ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్ ఈ ఈ శ్రీనివాసచారి అన్నారు. ఏంసూరూ మండలం లింగపాలెం 33/11 కె.వి సబ్ స్టేషన్ కు ప్రత్యామ్నాయంగా 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 33 కె.వి విద్యుత్ లైన్ ను నిర్మించారు. ఈ 33 కెవి విద్యుత్ లైన్ నిర్మించడం వలన ప్రస్తుతం ఉన్న 33/11 లైన్ లో ఏ విధమైన సాంకేతిక సమస్యలు తలెత్తిన లేక నిర్వహణ నిమిత్తం లైన్ క్లియర్ తీసుకున్న సమయంలో ఈ ప్రత్యామ్నాయ లైన్ ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించటం జరుగుతుంది. ఈ లైన్ ద్వారా లింగపాలెం 33/11కే సబ్స్టేషన్ పరిధిలో లింగపాలెం, భీమవరం, రేజర్ల, గ్రామాల పరిధిలోని గృహాలకు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయటం ఈలుపడుతుంది. ఇదే మండలం బీరేపల్లి సబ్ స్టేషన్ లో కోటి పది లక్షల రూపాయలతో అదనపు 5.0 ఎం వి ఏ, పి టి ఆర్ ను ఏర్పాటు చేశారు. ఈ అదనపు పి టి ఆర్ ఏర్పాటు చేయడం వల్ల ఈ బీరేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 9 గ్రామాలకు చెందిన వారి గృహాలకు, వ్యవసాయ వినియోగదారులకు, విద్యుత్తు నిరంతరాయం సరఫరా చేయుటకు వీలు పడుతుంది. పెనుబల్లి మండలం లంక సాగర్ సబ్ స్టేషన్ పరిధిలో 13 లక్షల రూపాయల వ్యయంతో అదనపు ఫీడర్, ఫీడర్ బ్రేకర్ ను ఏర్పాటు చేయటం జరిగింది. పైన తెలిపిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మార్టై ఆపరేషన్ డి ఈ జె బద్రు పావర్, సత్తుపల్లి ఏ డి ఈ ప్రసాద్ బాబు, ఏంసూర్ ఏఈ అంకారావు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



# భక్తిశ్రద్ధలతో రాష్ట్రవ్యాప్తంగా సీతలా భవాని పండుగ వేడుకలు

**ఖమ్మం కల్చరల్ జులై 9 ప్రభాతవార్త:**



గిరిజనులైన లంబాడీలు ( గోర్ బంజారాలు ) అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఎంతో పవిత్రతతో జరుపుకునే సీతల పండుగను రాష్ట్ర ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున అభ్యర్థించారు. ఈ పండుగ ప్రపంచం మొత్తం లో నివసిస్తున్న గోరు బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఈ పండుగ బంజారాల ఔన్నత్యాన్ని చాటుకుంటారు. కావున రాష్ట్ర ప్రభుత్వము ఈ పండుగ రోజున సాధారణ సెలవు ప్రకటించాలని బంజారా జాతి మనోభీష్టని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ సీతల పండగ ఉత్సవాలలో తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని విజయవంతము చేయడంలో ముందున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పాల్గొన్న సంఘ నాయకులు ములకలపల్లి లో భూక్య సోమనాయక్ రాష్ట్ర అధ్యక్షులు,



ప్రధాన కార్యదర్శి భూక్య లచ్చు నాయక్, డిఎస్ వినోద్ నాయక్, డి దేవా నాయక్, దేవేందర్ నాయక్, తిరుమలాయపాలెంలో దారావత్ రాములు నాయక్, కోశాధికారి బాలాజీ నాయక్, చిన్న తండాలో ఎన్ శంకర్ నాయక్, బి వెంకన్న నాయక్, బి. కేశ్యా నాయక్, అజయ్ తండా నేలకొండపల్లిలో బానోత్ వీరయ్య నాయక్, రఘునాధపాలెంలో డి ఎస్ నాగేశ్వరరావు నాయక్, బి. రాందాస్ నాయక్, బి.రాంబాబు నాయక్, పాండురంగాపురంలో ఎం. బాల్ సింగ్, బి.మంగ్యా నాయక్, పెద్ద తండాలో బి.కిషన్ నాయక్, హనుమంతు నాయక్, మూడు మల్ల నాయక్, బి శ్రీనివాస్ నాయక్, అక్కినాపురం తండలో బి.రవి నాయక్, జె గోపీనాయక్, ఏన్కూరులో ఎన్.శ్రీనివాస్ నాయక్, డి.బిక్ష నాయక్, శ్రీ రామ్ నగర్ తండలో బి శోభనాయక్, బంగ్లా చంద్రు తండాలో బోడ వీరన్న నాయక్, గొరిల్లా పాడు తండాలో భానోత్ నెహ్రూ నాయక్, చందా నాయక్, భద్రు నాయక్, వీరన్న నాయక్, మరిపెడ బంగ్లాలో జి నామానాయక్, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 9 ప్రభాతవార్త :**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ నందు సుమారు 11 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు మురికి కాలువ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే తుమ్మల గారి ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మురికి కాలువల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల గారు రాజీ పడరని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో మరియు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ... డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల గారికి మేయర్ గారికి కమిషనర్ గారికి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.. నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ కృష్ణలాల్ , డీఈ శ్రీనివాస్,




ఏఈ వరుణ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు , కాటం యాదయ్య, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, మంగ యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు, మరాటి బీరేష్ , దోమల నాగేశ్వరావు, సెల్వం జ్ఞానేశ్వర్, భైరోజు సంతోష్, చేతి శ్రీనివాస్, నరసింహారావు, కొక్కిరేణి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గంగయ్య, మీర్జా అజీజులా బెగ్, మొయిన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాజి ఎఐసిసి కార్యదర్శి, వంశీచంద్ రెడ్డి పర్యటన

**- పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ప్రభాతవార్త ఖమ్మం:**



10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నుండి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా సంస్థాగత ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన ఎజెండా గా సమావేశాలు ఉంటాయని తెలిపారు. 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం, 2 గంటలకు పార్టీ ముఖ్యలతో సమావేశం, 3 గంటల నుండి అందుబాటులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని వంశీచంద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ సమర శంఖారావమ్ సభను జయప్రదం చేయండి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం కాంట్రాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్ నందు బీసీ సంఘం ముఖ్య నాయకుల సమావేశం అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ... ఈ నెల 13వ తేదీన జరిగే బీసీ సమర శంఖారావమ్ మాట్లాడుతూ..అన్ని బీసీ కుల సంఘాల ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయుట కోరారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు తాళ్ల




రవికుమార్, ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరావు, ట్రెజరర్ కోపనాతి శాంతారావు, ఉపాధ్యక్షులు అను గోజు నరసింహ చారి, బండారు రమణయ్య, వేముల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు పట్ల వామపక్షాల రాస్తారోకో



**ప్రభాతవార్త ఖమ్మం :**

పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని బుధవారం రఘునాధపాలెం మండలం మంచుకొండ సెంటర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎం సిఐటియు .టి యు సి ఐ .ఏ ఐ యుకే ఎస్. ఏఐపీకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కార్మిక వర్గాలపై పని భారం పెంచుతూ కార్మికులపై పని భారం పెంచడమే తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి చట్టబద్ధం చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కావాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి. వేయాలని బడా బాబులకు ఓడిగం చేసే చట్టాలను వ్యతిరేకించాలని ఆయన కోరారు సిపిఐ ఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నో రద్దు చేయాలని అంగన్వాడి ఆశ వర్కర్ పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక పై పని భారం తగ్గించాలని అంగన్వాడి ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను రద్దు చేయాలని జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని భారత్ పాకిస్తాన్ రెండు దేశాల మధ్య ఉద్రేకతలు పెరగడం వైమానిక దాడుల వల్ల మే 24 జరగాల్సిన సార్వతిక.. సమ్మె ఈరోజు జరుగుతా ఉంది రైతులపై కార్మికులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న పనివారాన్ని తగ్గించేవరకు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాధపాలెం మండల కార్యదర్శి కేలోత్. లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతన్న విధానాలను నివారించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలని కరెంటు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కెలాత్ .పాపారావు ధరావత్ లక్ష్మణ్ సిపిఎం మండల కమిటీ సభ్యులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు గూగులోత్. కుమార్. అబ్దుల్ బి. లక్ష్మణ్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఇస్లాం రమేష్ పార్టీ మండల బాధ్యులు పుప్పాల రామారావు నాగం సూర్యనారాయణ ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి కుప్పాల రామారావు పి వై ఎల్ మండల సహకార దర్శి కేలోత్ రవి కోనపుడి బిక్షమయ్య అజ్మీర శంకర్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్ మండల బాధ్యులు బాల కుమారి విజయ స్వప్న రామా దేవి రుక్మిణి శాంతాబాయి సిఐటియు బాధ్యులు విజయ రామా దేవి సరిత సుశీల శారద భద్రమ సంతోషి టి యు సి ఐ మండల బాధ్యులు చలమల లక్ష్మీనారాయణ భూక్య. రవి యార సంగీ వెంకటరామయ్య జటోతూ. చందులాల్ జి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో సార్వత్రిక సమ్మె సక్సెస్

## - అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మణుగూరులో సక్సెసయ్యింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల కార్మికులు, కర్షకులతో పాటు సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొని అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో భారీప్రదర్శన నిర్వహించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ.. కార్మికవ్యతిరేక 4లేబర్‌కోడ్లను రద్దుచేయాలని ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని, కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలనే తదితర డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ కార్మికసంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్లు దేశవ్యాప్త సార్వత్రికసమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో అన్నికార్మికసంఘాలు పాల్గొని విజయవంతం చేశాయన్నారు. ఈ సమ్మెను చూసైనా కేంద్రప్రభుత్వం కళ్లు తెరవాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. ఈ




కార్యక్రమంలో అఖిలపక్ష కార్మికసంఘాల, ప్రజాసంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, నాగెల్లి వెంకటేశ్వర్లు, వి.వెంకటరత్నం, ఎస్డీ నాసర్‌పాష, మధుసూదన్‌రెడ్డి, కొడిపల్లి శ్రీలత, దుర్గ్యాల సుధాకర్, భిక్షం, రాజబాబు, రమేష్, సురేందర్, సీతారాములు, మంగీలాల్, అన్నవరపు కనకయ్య, నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, లక్ష్మీకుమారి, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు కె.చంద్రమోహన్ సహకారంతో బుధవారం మండలంలోని సంతోష్‌నగర్‌లోగల బాలవెలుగు పాఠశాలలో రూ.15వేల విలువగల పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, శ్రీనివాసరావు, అడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, శ్రీరాములు, కత్తి రాము, భాగం రమేష్, వల్లభనేని నాగేశ్వరరావు, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక సంఘాలను బిజెపి నిర్వీర్యం చేస్తుంది

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

పినపాక ప్రభాతవార్త, జూలై 10:

కార్మిక హక్కులపై బీజేపీ మరణ శాసనం రాస్తుందని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు బుధవారం చేపట్టిన సమ్మె బాటలో భాగంగా మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో సిపిఎం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిదన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు.మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోనికి నెట్టివేసే లక్ష్యంతో 29 కార్మిక




చట్టాలను రద్దుచేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందన్నారు. పని ప్రదేశాలలో యూనియన్లు లేకుండా చేయటమే లక్ష్యంగా,కార్మిక వర్గాన్ని నిరాయుధుల్ని చేయడమే ధ్యేయంగా ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చినట్టు స్పష్టమవుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్,మండల కమిటీ సభ్యులు మడివి రమేష్,నట్టి శంకరయ్య, పార్టీ శ్రేణులు., కార్మికులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపును విరమించుకోవాలి: సిఐటీయు

## - నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

## - మండల కేంద్రంలో బారి ప్రదర్శన

కరకగూడెం, ప్రభాతవార్త:

లేబర్ కోడ్ ల అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను విరమించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దు చేయడం కోసం లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకే విరుద్ధమైన చర్యాన్ని సిఐటియు విమర్శించింది. దేశంలో ఉత్పత్తి వర్గాలైన కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు దేశ జనాభాలోని అత్యధిక భాగం కేంద్రం బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల సమస్యలను ఎదుర్కొంటున్నారని సిఐటియు తెలిపింది. దేశంలో పేదరికం పెరుగుతుందని సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని జూలై ఆరో తేదీన ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో స్వయానా కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి ప్రస్తావించారని ఇది దేశం యొక్క ఆర్థిక పరిస్థితి దిగజారి పోతుందన్న వాస్తవ పరిస్థితులకు నితిన్ గడ్గరి మాటలు అద్దం పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల యొక్క ఆదాయాలు గణనీయంగా తగ్గిపోయాయని ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని దీని పర్యావసానమే దేశ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని సిఐటియు పేర్కొన్నది .ప్రభుత్వ




వైఫల్యాలను ఆర్థిక సంక్షోభాన్ని దేశ ప్రజల నిజమైన సమస్యలను పక్కదారి పట్టించడం కోసమే ప్రజల మధ్య భావోద్వేగాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రెచ్చగొడుతుందని సిఐటియు విమర్శించింది. కార్మిక వర్గానికి న్యాయబద్ధంగా కనీస వేతన చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి పని 200 రోజులకు పెంచి, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు సిఐటియు నేతృత్వంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు .కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వంగర సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బిలపాటి శంకరయ్య ,సుతారి కాంతారావు ,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి చర్ప సత్యం, వివిధ రంగాల మండల నాయకులు భవాని, సుజాత ,భద్ర కళ, రమాదేవి, తాటి లక్ష్మి, వెంకన్న ,సాంబమూర్తి ,కృష్ణ, సాంబశివరావు ,ధనంజయ్ ఆటో యూనియన్ నాయకులు సాంబశివరావు రంజిత్ లక్ష్మీనారాయ తదితరులు పాల్గొన్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మణుగూరు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పగిడేరు గ్రామంలో రామానుజవరం క్లస్టర్ ఏఈవో హారిక కేంద్రప్రభుత్వ పథకాలు పీఎంకిసాన్, పంటలభీమా, సాయిల్‌హెల్త్‌కార్డ్ కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన డీఈవో వెంకటేశ్వరచారి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మణుగూరు మండలంలో జిల్లా విద్యాశాఖా అధికారి వెంకటేశ్వరచారి బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో భవిత కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటుచేయబడిన ఆరు భవిత కేంద్రాలకు ఫర్నీచర్, భోదనఅభ్యాసన సామాగ్రి కొరకు ఒకొక్క భవిత కేంద్రానికి రూ.2లక్షలు మంజూరువచ్చాయన్నారు. అన్ని భవిత కేంద్రాలకు సామాగ్రిని కొనుగోలుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో జిల్లాలోని 15మండలాలకు ప్రత్యేకంగా భవిత కేంద్రాల నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్నారు. ఈ భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ పిల్లలకు సాధారణ పిల్లలతో పాటుగా చదువుకునే అవకాశాన్ని కలిగిఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.సైదులు, ఎ.నాగరాజశేఖర్, స్వర్ణజ్యోతి, శ్రీలత, నాగశ్రీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను నిరశిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపులోభాగంగా బుధవారం బీటీపీఎస్‌లో విద్యుత్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, వెంకట్‌నాయుడు, బి.రవిప్రసాద్, వి.ప్రసాద్, హేమ్లా, కృష్ణ, వీరస్వామి, సీహెచ్ రవితేజ, రాధామోహన్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## 16న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ: ప్రజాపంథా

ఇల్లందుటౌన్, జులై 9, ప్రభాతవార్త:

ఇల్లందులో ఈనెల 16న జరుగు రాయల చంద్రశేఖర్, ఎల్లన్న, గండి యదన్నల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణలు కోరారు. బుధవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం, వారి హక్కుల కోసం, కూడు, గూడు, నీడ, భూమి కావాలని విప్లవ మార్గంలో ప్రయాణించే క్రమంలో పోలీసు నిర్బంధాలు, జైలు జీవితం, రౌడీ మూకల దాడులు ఎదుర్కొంటూ కష్టాలు, కన్నీళ్లు, కడగండ్లను భరించి ప్రజా అభివృద్ధి కోసం ఆనాడు సాయుధ మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు. పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. నోరులేని ఆదివాసీలు, దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించారన్నారు. భూమిలేని పేదలకు భూమి పంచారని, కూలి, తునికాకు రేట్లు, అధిక ధరల నియంత్రణ కోసం పోరాడారని తెలిపారు. వడ్డీ వ్యాపారస్తుల నడ్డి విరిచారని, ఊళ్ళల్లో బడులను పెట్టించారని, దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడారని, ఆ క్రమంలోనే జీర్ణించుకోలేని ఆనాటి ప్రభుత్వం ఎల్లన్నను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారని ఆరోపించారు. ఎల్లన్న ఆశలను కొనసాగిస్తామని రాయల




చంద్రశేఖర్, గండి యాదన్నలతోపాటు అనేకమంది విప్లవోద్యమంలో పనిచేసి అమరులయ్యారని తెలిపారు. ఆ అమరుల ఆశయాల వెలుగులో నేటితరం ప్రయాణించి నేటి పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరుల సాక్షిగా ఏజెన్సీ ప్రజలకు సీతారామ ప్రాజెక్టు నీళ్ల దక్కేవరకు ఏకం కావలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. అందుకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ముందు అడుగు వేసేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకర్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఆర్. బోస్, వాంకుడోత్ అజయ్, పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, టియుసిఐ ఏరియా కమిటీ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, గురునాథం, రఘు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవాళికి భవిష్యత్తు: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు అర్బన్, జూలై 9, ప్రభాతవార్త:

మొక్కలను నాటితేనే భవిష్యత్తులో మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి నవన మహోత్సవంలో భాగంగా ఇల్లందు మండలం రొంపేడు పంచాయితీలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని 1950లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ కార్యక్రమానికి నాంది పలికి నేటికీ 75 ఏళ్ల పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 కోట్ల మొక్కలు పెంచడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.



సకాలంలో వర్షాలు పడడానికి చెట్లు దోహదపడతాయని, స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను, ఫారెస్ట్ ఎఫ్డిఓ కరుణాకర్ చారి, ఫారెస్ట్ రేంజర్లు చలపతిరావు, నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పిఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ యంపిటిసీ పాయం కృష్ణ ప్రసాద్, నాయకులు డి. శివకుమార్, పులి సైదులు, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇల్లందులో సమ్మె సక్సెస్..

### - కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్

ఇల్లందు అర్బన్, జూలై 9, ప్రభాతవార్త:



కార్మిక హక్కుల పరిష్కారం కోసం, కార్మిక వ్యతిరేక విధానాలపై కేంద్ర వైఖరిని ఖండిస్తూ బుధవారం చేపట్టిన కార్మిక సంఘాల సమ్మె సక్సెస్ అయ్యింది. కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను రద్దు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, కార్మిక సంఘాల నాయకులు దేవరకొండ శంకర్, పాయం వెంకన్న, ఎస్ ఏ నబి, జె .వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, రాసుద్దిన్ లు డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఆందోళన నిర్వహించి సాధించుకున్న హక్కులను కాలరాయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే వరకు ఆందోళనలను విరమించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, ఐ ఎన్ టి యు సి, టీబీజీకేఎస్, టియుసిఐ, ఐఎఫ్టియు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంఘీభావం ప్రకటించిన బార్ అసోసియేషన్..

కేంద్ర తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంఘాలు చేపట్టిన సమ్మెకు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక చట్టాలను విభజన చేసి కార్మికుల హక్కులను హరించడమే అన్నారు. కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించిన కార్మిక చట్టాలను వెంటనే రద్దుచేసి యధాస్థితికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, పీ. కరుణాకర్, పి. గోపీనాథ్, దంతాల ఆనంద్, కొండ నారాయణ, మామిడి సత్య ప్రకాష్, బి. రవికుమార్ నాయక్, టీ. మహేశ్వరరావు, పి. అనిల్ కుమార్, ఎస్. బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## మావోలకు సహకరిస్తే కఠిన చర్యలు

### - గుండాల ఎస్ఐ షైక్ సైదా రహోఫ్

గుండాల జులై 9 ప్రభాతవార్త :

మండలంలోని దేవల్లగూడెం గ్రామంలో బుధవారం యస్. ఐ. సైదా రవూఫ్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్. ఐ రహోఫ్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లును గోప్యంగా ఉంచుతా మన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసుల కు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే



పోలీస్ శాఖ నుంచి ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధంతర్నా చేసు కోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల పి. యస్. సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సమ్మె విజయవంతం...

### - సమరశీల పోరాటాలే శరణ్యం...

గుండాల, జూలై 9 ప్రభాతవార్త :




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె బుధవారం మండలంలో విజయవంతం అయిందని ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఈసం వెంకటమ్మ, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తిసత్యంఅన్నారు. సమ్మె సందర్భంగా గుండాలలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బొడ్రాయి సెంటర్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్నఅధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగం తమ రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి చట్టాలను వెనక్కి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక వర్గం సంగటితం కావలసిన అవశ్యకతను గుర్తు చేశారు ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో సుమారు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొన్నారని వారు అన్నారు. గుండాల మండలంలో అంగన్వాడి .ఆశ. హమాలి, భవన నిర్మాణం. గ్రామపంచాయతీ, మోటార్ వర్కర్స్ తదితర అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ..ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు గడ్డం నగేష్, వానపాకుల లాలయ్య, చింత నరసయ్య, బానోత్ చంద్యా, తాటి కృష్ణ, మెంతిని నాగేష్, ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం లాలయ్య కొమరం సీతారాములు, బానోతు లాలు, పాయం ఎల్లన్న,టి యు సి ఐ నాయకులు కొమరం శాంతయ్య, కోడూరి జగన్, మొక్కనరి, సిఐటియు నాయకులు పాయం సారమ్మ, వట్టంపూలమ్మ కౌసల్య, ఎస్.కె నజీమా తదితరులు పాల్గొన్నారు.

## నేటి గురుపౌర్ణమికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలి..



ఇల్లందుటౌన్, జూలై 9, ప్రభాతవార్త:

పట్టణంలోని లలిత్ కళ మందిర్ రోడ్డులో గల శ్రీసాయిబాబా ఆలయంలో ఆషాడ మాస పౌర్ణమి (గురుపౌర్ణమి)ని పురస్కరించుకొని నేడు జరిగే విశేష అభిషేక, అర్చనలు, రధం ఊరేగింపులకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై హారతి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి శ్రీ సాయినాధుని కృపా, కటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు అన్నవరపు మల్లికార్జున రావు కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురుపౌర్ణమి కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటలకు కాకడ హారతి, 7 గంటలకు పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నా హారతి, 1గంటకు మహా అన్నదానం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, 6:30 గంటలకు రధం ఊరేగింపు, రాత్రి 9:30 గంటలకు శేజ్ హారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలి

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 9 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అశ్వారావుపేటలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం స్థానిక పాత ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు ముందుకు తెచ్చిందని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలయితే 300ల మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేశ్చగా కార్మికుల్ని తొలగించవచ్చునని పేర్కొన్నారు. ఆ నాలుగు లేబర్ కోడ్లు కార్మిక జీవనాన్ని అస్తవ్యస్తం చేసేలా ఉన్నాయని కావున వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఎంకైతెనా ఉందన్నారు. కావున వామపక్షాలు, కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నాలుగు లేబర్ కోడ్లను రద్దు



అయ్యేవరకూ పోరాడాలన్నారు. అన్ని కార్మిక సంఘాలవారు ఏకమై మన హక్కులను సాధించుకోవాలని వామపక్ష నేతలు కార్మిక సంఘాల నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాత ఎంపిడిఓ కార్యాలయం నుండి మొదలుకొని సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు సయ్యద్ సలీం, పుల్లయ్య, గోకినపల్లి ప్రభాకర్, గన్నిన రామకృష్ణ, చిరంజీవి, నూకవరపు విజయ్ కాంత్, పఠాన్ జలాల్, సయ్యద్ జాకీర్, దోమల అనిల్, ముత్తు, నయోమి తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండల కేంద్రంలో సమ్మె విజయవంతం

**పెనుబల్లి, జులై 09, ప్రభాతవార్త:**

కార్మిక హక్కులు కాలరాస్తూ, భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని బుధవారం తలపెట్టిన సమ్మె విజయవంతం అయిందని, పెనుబల్లి మండల కేంద్రంలో విద్యాసంస్థలు, వ్యాపార వర్గాల వారు, బ్యాంకులు, స్వచ్ఛాందగా బంద్ పాటించారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిపిఎం, సిపిఐ, ఎమ్మెల్ మాస్ లైన్, టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి సంఘీభావం ప్రకటించారు. ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అమాలి కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్స్, షాపు గుమస్తాలు, రిక్షా కార్మికులు, రైస్ మిల్ హమాలీ కార్మికులు, మోటర్ మెకానిక్ వర్కర్స్, రైస్ మిల్ లో పనిచేసే హమాలీ కార్మికులు, హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్, వివిధ వర్గాలకు చెందిన కార్మిక వర్గం మొత్తం సమ్మెలో పాల్గొని, వి ఎం బంజర్ రింగ్ సెంటర్ నందు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన సందర్భం గా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరపతిరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలోసిపిఐ మండల నాయకులు పొదిలి భాస్కర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 26 వేల రూపాయల కనీస వేతనాన్ని




అమలు చేయాలని, అమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూసీ రాష్ట్ర నాయకులు చలమాల విఠల్ మాట్లాడుతూ హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ కు వేతనాల తక్షణమే రిలీజ్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ ఉన్న వేతనాలను విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేత్తనాల తక్షణమే ఇవ్వాలని, మాస్ లైన్ నాయకులు లాజర్ మాట్లాడుతూ అంగన్వాడి, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, భావన షాపుల్లో పనిచేసే గుమ్మస్తాలకు వేతనాలు పెంచాలని, లేబర్ కోళ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు, ఈ సభలో టిఆర్ఎస్ నాయకులు వంగా గిరిజాపతి రావు, మందడపు అశోక్, వేముల నరసింహారావు, మల్లెల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రాజేశ్వరరావున, ఎస్. డి.బాబు, పంతంగి వెంకటేశ్వరరావు, కోమటి కృష్ణా రావు, సిపిఎం నాయకులు చెమట విశ్వనాథం, తడికమళ్ళ చిరంజీవి, సత్యం, సిఐటియు నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, ,హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి పాల్గొన్నారు.

## జిల్లాలో ఎరువులు నిల్వలు ఫుల్..

### - ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా అధికారి

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో ఈ వర్షాకాలం సీజన్లో రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎక్కడకొరత లేదనిజిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య తెలిపారు. బుధవారం సత్తుపల్లి పట్టణం, రామా నగరం లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించ రాదని, ఒక ఎరువు కొంటే మరొకటి కొనమని రైతుల ను వత్తిడి చేయ వద్దని, రైతులు అడిగిన ఎరువులు మాత్రమే ఇవ్వాలని డీలర్లు ను పుల్లయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలు గోదాం ల ను తనిఖీ



చేసి నిల్వల వాటి వ్యత్యాసం, ఇన్వాయిస్ లు, ఫామ్ ఓ లు, తనిఖీ చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, డీలర్లు పాల్గొన్నారు.

## మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**మధిర జూలై 9 ప్రభాతవార్త :**



మధిర మండల మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంచర్ల ఆనంద్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా వంశీ, శివారెడ్డి, సెక్రటరీగా సుమన్, సురేష్ జాయింట్ సెక్రటరీగా చారి, బాజీ కోశాధికారి హరికృష్ణ , మాణిక్యాలరావు గౌరవ సలహాదారులుగా సలీం, శ్రీకృష్ణ, రవి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క షాప్ ఓనర్, టెక్నీషియన్ యూనియన్ అభివృద్ధి కోసం పనిచేయాలని, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. యూనియన్ లో సభ్యత్వం తీసుకొని యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క టెక్నీషియన్ కూడా ఐడెంటిటీ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ యూనియన్ నిబంధనలను కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మొబైల్ షాప్ ఓనర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో పాల్గొన్న టీచర్లకు ఐదు సీసీఎల్‌లు మంజూరు: పిఆర్‌టియు

**మధిర జూలై 9 ప్రభాతవార్త :**

గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అందరికీ ఐదు సీసీఎల్ మంజూరు చేయడం జరిగిందని పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి మధిర మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలుకూరు సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ తెలిపారు. సర్వే లో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్ 5 కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్స్ లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెమ్యూనరేషన్ కూడా త్వరలోనే మంజూరీ అయ్యేట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వం నుండి విడుదల చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు.




## దమ్మపేటలో సార్వత్రిక సమ్మె విజయవంతం

### - భారీ ప్రదర్శన నిర్వహించిన కార్మిక సంఘాలు

**దమ్మపేట జ్యూలై 9 ప్రభాతవార్త:**



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండలంలోని అప్పారావుపేట సెంటర్ నుండి మందలపల్లి వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని కోరుతూ నిర్వహించిన సభలో సిఐటియు, ఎఐటియుసి, టియుసిఐ నాయకులు చెన్నకేశవులు, ధర్మ వీరబాబు తదితరులు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడానికి బదులు కాంగ్రెస్ ప్రభుత్వాల సైతం పనిగంటలు పెంచుతూ తమ వర్గ క్వెజాన్ని సాటుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ విధానాల వలన దేశ ప్రజలు కార్మికులు రైతులు ఎంతగా నష్టపోతున్న పట్టించుకోకుండా కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే తన పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. ఎన్నో త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న హక్కులను హరించాలని చూస్తే కార్మికు లోకం చూస్తూ ఊరుకోదని ఐక్యంగా తిరగబడుతుందని అన్నారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 గంటల పని విధానం జీవో 282 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పిల్లి నాయుడు, మురారి, రఘు, విజయలక్ష్మి, కొప్పుల శ్రీను, జ్యోతి, ఈశ్వరమ్మ, బసవయ్య, సాయి, రైతు సంఘం నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, కేశవరావు, అప్పారావు, దుర్గ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన బి.అప్పారావు

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 9 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.అప్పారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల సాధారణ బదిలీల్లో భాగంగా అశ్వారావుపేట ఎంపిడిఓగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో బి అప్పారావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అప్పారావు స్థానిక కార్యాలయంలో విధుల్లో చేరారు.

## రామకృష్ణపై దాడి హేయనీయం

**ములకలపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణపై జరిగిన దాడిని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు బాదావత్ భద్రు బుధవారం తెలిపారు. క్షేత్రస్థాయిలో తగినంత సిబ్బంది లేకపోయినా కష్టనష్టాలకోర్చి విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్లపై దాడులు దురదృష్టకరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాల అమలు, విపత్తు నిర్వహణ, ప్రోటోకాల్, భూపరిపాలన వంటి కీలక విధులు నిర్వహించే క్షేత్రస్థాయి రెవెన్యూ ఉద్యోగులపై దాడి జరిగితే ప్రభుత్వ సేవలకు విఘాతం కలుగుతుందని, వారి రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే

## - వందేళ్ల పోరాట చరితను నేటి తరాలకు అందిద్దాం

## - వైరా మండల మహాసభలో దండి సురేష్

**వైరా, జూలై 09, ప్రభాతవార్త:**

హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల పోరాట పలితంగానే సంక్షేమ పధకాలు అమలమవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నికరంగా పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనన్నారు. వైరా మండలం సిపిఐ 17వ మహాసభ బుధవారం మిట్టపల్లి రాఘవరావు, అమరనేని పరశురాంలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వైరాలో జరిగింది. సభకు ముఖ్య అతిధిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కోసం పోరాడిన చరిత్ర సిపిఐ సొంతమని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యానికి కమ్యూనిస్టులు పిలపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూమి, భుక్తి, విముక్తి కోసం మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, సమాచార హక్కు చట్టం,పింఛన్ల పెంపుదల సాధించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కార్మికులకు, కర్షకులకు హక్కులు సాధించబడ్డాయని అన్నారు. వందేళ్ల పోరాట క్రమంలో చారిత్రక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గణనీయమైన బలం కలిగి అటు బిజెపి మతతత్వానికి ఇటు బూర్జువా పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుందని సురేష్ తెలిపారు. కాంగ్రేస్ పార్టీతో సిపిఐది ఎన్నికల అవగాహన మాత్రమేనని ప్రజలకు అమలు చేయాల్సి న సంక్షేమ పథకాల కోసం జరిగే పోరాటంలో రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా మహాసభలు 19,20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని, 600 మంది ప్రతినిధులు మహాసభలకు



హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. శత సంవత్సర ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని, ఈ సందర్భంగా ఐదు లక్షల మందితో ప్రదర్శన నిర్వహించనున్నామని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు గారపాటి అశోక్, కొండా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు తదితరులు సిపిఐలో చేరారు. సిపిఐ వైరా మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పనిచేయనున్నామని అన్నారు. పార్టీ కార్యచరణను అమలు చేస్తామని గోపాలరావు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా వెంకటనర్సి ంహారావు ఎన్నికయ్యారు.

### అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం: బాగం

ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్థూపాన్ని పునర్ నిర్మించగా బుదవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలా పనిచేశారని యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పనిచేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, మూటా కొండవ, గారపాటి అశోక్, యాకూబ్‌అలి, అమరనేని పరశురాములు, రాజేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సంధ్య

## - ఎంఏలో గోల్ట్‌మెడల్ సాధించిన సంధ్య

## - తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తా



**కారేపల్లి జూలై 9 ప్రభాతవార్త:**

నిరుపేద కుటుంబంలో జన్మించిన పేదరికంతో కుటుంబం ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకుంటూ విద్యకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సంధ్య ఎంఏలో గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన దాసరి సంధ్య కాకతీయ యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ సాధించింది. మంగళవారం జరిగిన కాకతీయ యూనివర్శిటీ స్నాతకోత్స వంలో గవర్నర్ చేతుల మీదిగా అవార్డును అందుకుంది. కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని ఖమ్మం ఉమెన్స్ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్ చదువుతున్న సంధ్య ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ అందజేశారు. తల్లిదండ్రులది పేద వ్యవసాయ కుటుంబం తండ్రి దాసరి మల్ల య్య మంగమ్మ లకు ముగ్గురు పిల్లలు పెద్దకుమార్తె దాసరి అనూష ఎంబీఏ చేయగా రెండో కూతురు దాసరి సంధ్య ఎంఏ ఎకనామిక్స్ గోల్ట్‌మెడల్ సాధించింది. కుమారుడు దాసరి అరవింద్ బిటెక్ చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ పిల్లలను ఉన్నతి చదువులు చదివిస్తుండటం వారు కూడా తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా ప్రతిభ చూపుతుండటం అభినందనీయం. సంధ్య చదువు ఉసిరికాయలపల్లి, ఇల్లందు ప్రాంతంలో సాగింది. తన తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చటమే తన లక్ష్యమని సంధ్య తెల్పింది. దాసరి మల్లయ్య సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల కార్యదర్శిగా పని చేస్తున్నారు. గోల్డ్‌మెడల్ సాధించిన సంధ్యను గ్రామస్తులతో పాటు సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే,నరేంద్ర వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్,పండగ కొండయ్యులు అభినందించారు.

# కామేపల్లిలో సమ్మె విజయవంతం

## - తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

## - భారీ ర్యాలీ నిర్వహించిన కార్మికులు

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన కామేపల్లి లో బుధవారం సిఐటియు,రై తు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం,గిరిజన సంఘం,బిల్డిం గ్ వర్కర్స్ ,ఆశా వర్కర్లు,మ ధ్యాహ్న భోజన వర్కర్లు,అంగ న్వాడిలు,పంచాయతీ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిం ది.ఈ ర్యాలీలో గిరిజన సం ఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృ ష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీను,రైతు సంఘం నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తాసిల్దార్ కార్యాలయం ఎదు ట ధర్నా నిర్వహించి డిమాండ్ల తో కూడిన మెమోరండమును తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు అందజేశారు.ఈ ధర్నా కార్యక్ర మంలో దుగ్గి కృష్ణ,బాధావత్ శ్రీను,శ్రీనివాస్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులకు వ్యతి రేకమైన నాలుగు చట్టాలను రద్దు చేయాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపా యలు ఇవ్వాలని,రైతుల పం డించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,ఆటో డ్రైవ ర్లకు ఆటో అడ్డాలను ఏర్పాటు చేయాలని,ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. కార్మికులను నాశనం చేసే లేబ ర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్ కామేప ల్లి ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి,జ్యోతి,స్వరూప, పద్మ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్,అప్పారావు,లాలు, మధ్యాహ్న భోజనం వర్కర్స్ మండల కార్యదర్శి జయమ్మ, సుగుణమ్మ,బుచ్చమ్మ,ఆశా వర్కర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొర్ర నీల,హట్క ర్ బుజ్జి,పుష్ప,కళావతి,కల మ్మ,ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మోహన్ రావు,పుల్లయ్య స్వామి,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూని యన్ లీడర్ నరాటి నాగేశ్వర రావు,బాదావత్ దర్ సింగ్, సంతోష్,రైతు సంఘం నాయ కులు నాగేశ్వరరావు,రామా చారి,రాజశేఖర్,గిరిజన సంఘం నాయకులు ఎట్టి రాములు,ఈసం కోటేష్,వ్యవ సాయ కార్మిక సంఘం మండల నాయకులు గుగులోతు మంగీ లాల్,అడప రామనాథం, తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతం చేయాలి

**తల్లాడ, జూలై 09, ప్రభాతవార్త :**



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతం చేయాలని ఆర్డిఓ ఎల్. రాజేంద్రగౌడ్ విజ్ఞప్తిచేశారు. బుధవారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో లబ్దిదారుల ఇళ్ళను ఆర్డిఓ, తల్లాడ ఎంపిడిఓ సురేష్‌బాబు, ఏఈ ఆస్మాతో కలిసి పరిశీలించారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో నిర్మించుకోవాలని, త్వరగా నిర్మాణం పూర్తైన వాటికి లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్‌తో గ్రామంలో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలోనే ఆర్డిఓ, ఎంపిఓలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి కుమార్, జక్కంపూడి చంద్రశేఖర్, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కామ్రేడ్‌ల భారీ ప్రదర్శన

**తల్లాడ, జూలై 09, ప్రభాతవార్త :**




కార్మికులకు ఎనిమిది గంటలే పనిదినాలు కల్పించాలని దేశ వ్యాప్త సమ్మెలో భాగం తల్లాడలో బుధవారం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక మిల్లుల వద్ద నుండి కార్మికులు ఎర్రజెండాలు చేతబట్టి ప్రభుత్వాలు కార్మికులను కట్టుబానిసలుగా మార్చి వారి సంక్షేమం కోసం ఉన్న లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రూ. 26 వేలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, డి. శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా నాయకులు మద్దోజు శ్రవణ్‌కుమార్,మాస్ లైన్ నాయకులు షేక్ లాల్‌మియా, సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాఘవ, రమణ, నల్లమోతు నరసింహారావు, సాయిన్ని ప్రకాశరావు, నల్లమోతు నరసింహారావు పాల్గొన్నారు.

## బుల్లెట్ బండిపై10 వేల కి.మీ. ఆధ్యాత్మిక యాత్ర..

**- యాత్రచేసిన ప్రవీణ్ కుమార్ శాస్త్రి...**

**- శర్మను సన్మానించిన సృజన సాహితీ సమాఖ్య...**



**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :** భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన. తన తపనను ఇటీవలే పూర్తి చేసుకున్నాడు సత్తుపల్లి నివాసియైన యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శర్మ. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ శర్మ ను మంగళవారం సృజన సాహితీ సమాఖ్య అభినందించింది. వివరాలలోకి వెళితే... సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపైన భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేయాలని తపనపడేవారు. ఇందుకు సంబంధించిన



సమాచారాన్ని పూర్తిగా సేకరించుకొని, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు కూడా పూర్తిచేసుకున్నారు. చివరి క్షణంలో మిత్రబృందం ఆగినా, తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతయాత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని ముప్పై రోజులలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు. ఈ కాల వ్యవధిలో దక్షిణ, ఉత్తర భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, హరిద్వార్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా లమీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం మీదుగా తెలంగాణ లోకి తిరిగి ప్రవేశించినట్లు ఉప్పల ప్రవీణ్ తెలిపారు. తన ఆధ్యాత్మిక యాత్రలో చార్ ధామ్ తోపాటు ఉత్తర, దక్షిణ భారత దేశంలోని అన్నీ ముఖ్య క్షేత్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య మంగళవారం ప్రవీణ్ కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి, నాగేశ్వరరావు లతోపాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## రైతులు లాభదాయకమైన పంటలు పండించండి...

**- ఆహార భద్రత పథకంపై రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇచ్చిన ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :**






రైతులు వరి పంట పై కాకుండా లాభదాయకమైనటువంటి వాణిజ్య పంటలైన ఆయిల్ ఫామ్, కంది, మినుము, అపరాలు తదితర పంటల సాగు చేసి లాభాలు గడించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద రైతులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సత్తుపల్లి, ఏం సూరు, పెనుబల్లి, మండలాలకు మంజూరైన మినుము 32 ప్యాకెట్లు విబిఎన్ 8 రకం , కంది 16 ప్యాకెట్లు ఎల్ ఆర్ జి 52 రకం , నూరు శాతం సబ్సిడీపై విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు అందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ పాలనలో రైతులు కోసం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట సాగు చేయకుండా, అధిక లాభాలు ఆర్జించి పెడుతున్న వాణిజ్య పంటల పై దృష్టి పెట్టి ఆ పంటలు సాగు చేసి అధిక లాభాలు గడించాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఏఎంసీ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి వేఎంసురు, పెనుబల్లి, ఏవోలు వై. శ్రీనివాసరావు, పి రామ్మోహన్ రావు, ఏవీఎస్ ప్రసాద్ రాజు, ఏ ఈ ఓ లు నరేష్, సాయి, వాసంతి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్, హైస్కూల్లో, మొక్కలు నాటిన లైన్స్ క్లబ్..

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :** మొక్కలు పెంచండి, పర్యావరణాన్ని రక్షించండి అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి ప్రభుత్వ ఏరియాఆసుపత్రి నందు, కిష్టారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రధాన ఆసుపత్రి సూపర్నెంట్ వెంకటేశ్వరరావు , వైద్య బృందం డాక్టర్ సురేష్ నారాయణ, డాక్టర్ సాత్విక, రామలక్ష్మి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రటరీ ఎమ్మెస్ ఎన్ వి రమణ, ట్రెజరర్ అడుసుమిల్లి వెంకటేశరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ జంగా సత్యనారాయణ, డొద్దా కృష్ణయ్య,



కొత్తూరు ఉమామహేశ్వరరావు, జోనల్ చైర్మన్ పెనుగొండ రమేష్, గ్లోబల్ ఎక్స్టెన్షన్ టీం చైర్మన్ లయన్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది, కిష్టారం హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో దేశ వ్యాప్త సమ్మె విజయవంతం...

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :** సత్తుపల్లి పట్టణంలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా స్వచ్ఛందంగా సింగరేణిలో ఉద్యోగులు బుధవారం సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెకు సింగరేణి కార్మిక వర్గం మద్దతు పలికింది. తెలంగాణ రాష్ట్రానికే కొంగు బంగారంగా ఉండే సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 60 నుండి 75 వేల మంది ఉద్యోగులు బుధవారం దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడం , తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థ కాకుండా కార్పొరేట్ శక్తులకు వేలం ద్వారా అప్పగించే ప్రక్రియకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా కార్మిక వర్గం అంతా ఐక్యతతో జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపారు. భవిష్యత్తులో 135 సంవత్సరాల చరిత్ర కలిగి సుమారు 70 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ లాభాల బాటలో ఉన్న తల్లి లాంటి సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడానికి కార్మిక సంఘం నాయకులు, కార్మిక వర్గం దేనికైనా సిద్ధమని ఈ రోజున సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల ఐక్యతను చాటిచెప్పిన కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి కార్మిక సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాలు ఐఎన్టియుసి, ఏఐటీయూసీ, సిఐటియుసి, హెచ్ఎంఎస్, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు, సంఘాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి...

**- దేశ ప్రజలను కార్మిక వర్గాన్ని, వంచిస్తున్న మోడీ ప్రభుత్వం..**

**- సత్తుపల్లిలో ర్యాలీ, ప్రదర్శన మానవహారం...**




**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గాన్ని వంచనకు గురిచేస్తూ పాలన సాగిస్తుందని దేశ ప్రజల కంటే ప్రధాని, అంబానీలు కు ఎక్కువ ప్రాధాన్విస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలంసత్యనారాయణ రెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శీను, ఏ శరత్ లు విమర్శించారు. సత్తుపల్లిలో ఏఐటీయూసీ, సిఐటియు, టియుసి, టిఎన్టియుసి, సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం సత్తుపల్లిలోసమ్మె విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు అక్కడ నుండి రింగ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రింగ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ సిఐటియు జిల్లా నాయకులు కొరికిపోగు సర్వేశ్వరరావు అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో వామపక్షాల నాయకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్మిక రంగం మెడపై కత్తి పెట్టారని కార్మికుల కనీస చట్టాలు లేకుండా సమ్మె హక్కు లాంటి కనీస వేతన చట్టాలు లాంటి వాటిని కూడా కాల్ రాసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పని గంటల్ని పెంచడం కోసం ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. దేశంలో 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలైన అంబానీ, ఆదాణీయులకు, అప్పగించి ఈ దేశ వ్యవసాయ రంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేసి కొరకు పోరాటం కొనసాగుతుందని లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నరేంద్ర మోడీకి కనువిప్పు కలిగేలా 50 కోట్ల మంది కార్మిక వర్గం దేశంలో సమ్మెబాట పట్టారని ఇప్పటికైనా నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, విధానాలు వెనక్కి తీసుకొని దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని వారు కోరారు. సింగరేణిలో, ఆర్టీసీలో, సంపూర్ణంగా సమ్మె, ఆర్టీసీ కార్మికులు, సింగరేణి కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలు, అంగన్వాడీలు, గ్రామ దీపికలు, ఆటో ఫుట్పాత్, హోటల్ తో పాటు, గ్రామీణ ప్రాంత పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాటి అప్పారావు సత్తుపల్లి మండల కార్యదర్శి టి యోబుటౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సముద్రాల సుధాకర్, దార భీమయ్య, కాగిత వెంకటేశ్వర్లు, ఎస్ సుధాకర్, ఏఐటియుసి నాయకులు రహమతుల్లావ్ నాయకులు నాగరాజు ఆటో యూనియన్ నాయకులు కేశవరావు రాజశేఖర్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు మహాదేవ లక్ష్మి స్కావెంజర్స్ యూనియన్ నాయకులు కృష్ణమ్మ ఆశా వర్కర్ సీనియర్ ఏఐటియుసి నాయకులు శారద ఉదయశ్రీ రైతు సంఘం నాయకులు రాజబాబు జాజిరి శీను పాకలపాడు ఝాన్సీ శ్రీహరి కుమారి టియుసిఐ రాష్ట్ర నాయకులు సీయు పుల్లయ్య తాటి రాజు ప్రసాద్ అలివేలు మురళి మురళి హనుమంతు రవి వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నేలకొండపల్లి నందు సిపిఎం, సిఐటియు, సిపిఐ, టియుసిఐ సంఘాలు, అంగన్వాడి, ఆశ వర్కర్స్ , మధ్యాహ్న భోజనం వర్కర్స్, గ్రామ దీపికలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హమాలి, ఆటో, బిల్డింగ్ రంగం తదితర కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు నిరసనగా ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ప్రదర్శన జరిపారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలు రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని, కార్మికులకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మిక వర్గం సాధించుకున్న 8 గంటల పని దినాన్ని మార్చి దాని స్థానంలో 10 గంటలు 12 గంటలు పని విధానాన్ని తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని, ఇది పెట్టుబడుదారులకు,



యాజమాన్యులకు ఉపయోగకరం తప్ప కార్మిక వర్గానికి కాదని వారు చెప్పారు. తక్షణమే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ధరల నియంత్రణ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి కార్మికుడికి పెన్షన్ సౌకర్యం రూ.9వేలు ఇవ్వాలని, రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సభలో టి.యు.సి.ఐ జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఎం, సిఐటియు నాయకులు ఏటుకూరి రామారావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, పెన్షన్ దార్ల సంఘం జిల్లా నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు జ్యోతి, అంగన్వాడి జిల్లా నాయకురాలు కోటేశ్వరి, కుమారి, కట్టేకోల వెంకన్న, ప్రజా నాట్యమండలి కళాకారులు గాదె వెంకటేశ్వరరావు, కాలువ సీతారాములు, కోటేశ్వరరావు, సామల మల్లికార్జునరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, భూక్య కృష్ణ, దుగ్గి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ఎటువంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించండి

**- పాలేరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి వెల్లడి**

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**



ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని పాలేరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి వెల్లడించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా దేశవ్యాప్తంగా ఓటర్ లిస్ట్ ప్రక్షాళన కొరకు జరగబోయే కార్యక్రమానికి బిఎల్ఓ లకు నిర్వహిస్తున్న ట్రైనింగ్ లో భాగంగా బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణలో బిఎల్ఓ ల విధులు, ఎంజుమరేషన్ ఫారమ్స్ ఎలా నింపాలి, నూతన ఓటర్లు, ఎన్నారై ఓటర్లు, తొలగింపులు, చేర్పులు ,తప్పులు సవరణలు, మొదలగు విషయంల పై బీఎల్ఓలకు ఆమె వివరించి చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ మాస్టర్ ట్రైనీస్ పెద్ది జగన్నాథం, టి.రత్నకుమార్, ఏ.శ్రావణ్ కుమార్ శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమం ఇన్చార్జిగా నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొన్న డీసీసీబీ ఉద్యోగులు..

**కూసుమంచి, జూలై 9 (ప్రభాతవార్త) :**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఖమ్మం జిల్లా డీసీసీబీ ఉద్యోగస్తుల అసోసియేషన్ (బీఈఎఫ్ఐ) కూడా భాగస్వామ్యం అయ్యింది. బుధవారం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక సంస్కరణలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కూసుమంచి డీసీసీబీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ)కు అనుబంధంగా ఉన్న బెంగాల్ ప్రావిన్షియల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏఐబీఈఏ, ఏఐబీఏ, బెఫీ (బీఈఎఫ్ఐ)తో పాటు బ్యాంకింగ్ రంగానికి చెందిన కార్మిక సంఘాలు బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల మంగయ్య, బ్యాంక్ అసోసియేషన్ నాయకులు




వేణుగోపాల్, ఉదయశ్రీ, రాధిక, కళ్యాణి, మల్లెల స్రవంతి, ఎన్ దుర్గాదేవి, ఎన్ మంజూష, ఆర్ సంతోషి, డీ రవి, ఏ పర్వతాలు, ఎస్ కే జానీ, పీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలి.!

**- ఎం.పీ.డీ.వో ఎస్.కె సిలార్ సాహెబ్**

**తిరుమలాయపాలెం, జూలై 09(ప్రభాతవార్త) :**

బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ర్యాలయంలో ఎం.పీ.డీ.వో ఎస్.కె సిలార్ సాహెబ్ మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వన మహోత్సవంలో భాగంగా మండలంకు కేటాయించే లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంతోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కను వృక్షంగా ఎదిగే విధంగా రక్షించాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామలలో నిర్వహిస్తున్న పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని, టాక్స్ కలెక్షన్స్, తదితర అంశాలపై సమీక్ష చేసి అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో



ఎం.పీ.ఓ పి.సూర్యనారాయణ, ఇందిరమ్మ హౌసింగ్ ఏ.ఈ మిధున్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలు ధరించి దేవాలయాల అర్చకులు, సిబ్బంది నిరసన వ్యక్తం

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఈవో రమాదేవి పై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం నేలకొండపల్లి నందు వివిధ దేవాలయాల అర్చకులు, దేవాదాయశాఖ ఉద్యోగులు, సిబ్బంది నలబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే, నల్ల బ్యాడ్జీలు వారు ధరించి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఈవో రమాదేవి పై దాడి జరగటాని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది అమానుషమైన చర్య అని ఆయన అన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, అర్చకులు ఎం. రామానుజాచార్యులు, శివయ్య, దేవాలయాల సిబ్బంది శ్రీను, కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి జూలై 9 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం అందించిన పుస్తకాలను విద్యార్థిని, విద్యార్థులకు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్టా దయానంద్ విజయకుమార్ లు బుధవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పై ప్రత్యేకత దృష్టి పెట్టిందని విద్యార్థులు అందరికీ ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులు గురువులు యొక్క పేరు నిలబెట్టాలని విద్యార్థులకు వారు సూచించారు.కళాశాల ప్రాంగణం మొత్తం కలియతిరిగి వివరాలు ను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, తగు సూచనలు చేసినారు.ఈ



కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు , టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గాదే చెన్నారావు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి , నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "ఆ" తహశీల్దార్ మరీ ఇంత దుర్మార్గుడా

**డబ్బుకోసం గడ్డి కరిచాడు**

**బతికుండగానే ఓ మహిళను రికార్డుల్లో చంపేశాడు**

**నకిలీ మరణధృవీకరణ పత్రంతో దొంగ వారసత్వం**

**1989లో పుడితే 1987లో చనిపోయినట్లు రికార్డు**

**37 ఏళ్ళ తర్వాత దొంగనాటకాలు**

**బిసి యువతికి ఏకంగా "ఎస్టీ" హోదా**

**కళ్ళు..చెవులు మూసుకుని చోద్యం చూస్తున్న ఉన్నతాధికార్లు**

**తనకేమీ తెలియదని స్పష్టం చేసిన గిర్దావార్.2**

**మణుగూరు రెవెన్యూలో ఘరానా మోసం**

**ఉన్నతస్థాయి ఫిర్యాదుకి రంగం సిద్ధం**

పినపాక నియోజకవర్గం/ప్రభాతవార్త

ఇంతకుముందనుకున్నట్లు రెవెన్యూ అంటేనే ఏదో ఓ లోపం లేకుండా ఉండదని తెలుసుగానీ..మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో బయటపడ్డ ఒక అక్రమాన్ని చూస్తే మాత్రం ఈ శాఖ ఇంతగా "పురుగులు పడి కుళ్ళిందా" అనే ఆందోళన కలుగుతున్నది. డబ్బుకోసం ప్రాణాలు తీసేవాళ్ళని చూశాం.,కానీ ఓ బాధ్యతాయుత ఉద్యోగంలో ఉండి, చట్టాలను సక్రమంగా అమలుచేయాల్సిన కుర్చీలో కూర్చుని "ఆ" తహశీల్దార్ సమాజానికి ఎంత చేటు తెచ్చారో ఈ కథనాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది., అదేంటో పరిశీలిద్దాం. ఈ అరాచక అవినీతి పరంపర ఇలా సాగింది.

**బతికున్న మహిళను రికార్డులో చంపేశారు**

మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలోని గిరిజన తెగకు చెందిన "గనిబోయిన లక్ష్మి" కి సర్వే నెంబర్: 49/46 పై ఖాతానెంబర్: 121 మీద 1.27 కుంటల ఎసైన్డ్ భూమి ఉన్నది. కాగా ఈమె మరణించినట్లు రెవెన్యూ వారు ధృవీకరించేసి, ఈ 1.27 కుంటల భూమిని పానుగంటి శ్రీదేవి అనే మరో యువతి పేరుతో " వారసత్వం" మాడ్యూల్ కింద లక్ష్మి పేరిట ఉన్న రికార్డు హక్కుల్ని మార్చి పారేశారు. ఇది పచ్చి మోసం,దగా. ఎందుకంటే అసలు లక్ష్మి ఈరోజుకీ బతికే ఉన్నది. ఆమె మరణం ఓ భూటకం, అంతేకాకుండా పానుగంటి శ్రీదేవి అనే వారు లక్ష్మికి సోదరి అంటూ "వారసత్వం" ఖరారేచేసి పాపం మూటగట్టుకున్నారు. ఇంకో భయంకర విషయం తెలుసా..మరణించినట్లు చూపించిన లక్ష్మి ఎస్టీకా వడంతో., మరి సక్సెషన్ ప్రొసెసింగ్ విజయవంతంగా పూర్తిచేయాలి కాబట్టి "శ్రీదేవిని" కూడా "ఎస్టీ" గానే సర్టిఫైచేసిపారేశాడా దుర్మార్గపు తహశీల్దార్. వాస్తవానికి ఆమె "బిసి" క్యాటగిరిలోని వారు. ఓ మనిషి బతికుండగానే చచ్చినట్లు అధికారిక రికార్డుల్లో నమ్మించడం ఓ నేరమైతే.,లేని రక్తసంబంధాన్ని ఉన్నట్లు చూపించడం, బిసి క్యాటగిరిని తెచ్చి "ఎస్టీ" అంటూ సంతకాలు పెట్టేయడం., ఇదంతా చూస్తే వీళ్ళని నరమాంస భక్షకులనే పిలవాలి. వారసత్వమనేది ఛస్తేనే తప్ప రాదుకాబట్టి బతికున్నవాళ్ళని ఇలా రికార్డుల్లో స్వర్గస్థుల్ని చేశాడన్నమాట.

**దొంగ ఆర్ఓఆర్ ప్రొసీడింగ్ విధానమిలా సాగింది**

తహశీల్దార్ ప్రొసీడింగ్ నెంబర్: బి/ఎస్‌పిఎల్/2024 తేది:30.04.2024 లో "ఆ" తహశీల్దార్ ఇలా చెప్పారు. 1 వ రిఫరెన్స్ సిసిఎల్ఏ సర్క్యులర్ 1/2024 తేది:28.02.2024, 2 వరిఫరెన్స్ టెలిఫోనిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ భద్రాద్రి కలెక్టర్ తేది:29.02.2024, 3 వ రిఫరెన్స్ శ్రీదేవి దరఖాస్తు నెంబర్:2400224603 తేది:22.04.2024, చివరిగా మణుగూరు "గిర్దావార్.2 వారి ఎంక్వయిరీ రిపోర్ట్. ఇవీ ఆ ప్రొసీడింగ్‌లోని నాల్గు రిఫరెన్స్‌లు. వీటి ఆధారంగా "ఆ" తహశీల్దార్ రెచ్చిపోయారు. ఆయన రాత ఎలా ఉందో చూద్దాం. పైన పేర్కొన్న రిఫరెన్స్‌ల ప్రాతిపదికన 01.03.2023 నుంచి 09.03.2023 తేదీల మధ్యన "పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారానికి" ఉన్నతాధికారులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన ఈ శ్రీదేవి దరఖాస్తుని ఆమోదిస్తున్నానంటూ కథ మొదలెట్టారు. ఐతే ఈమె దరఖాస్తు తేదీని మాత్రం 22.04.2024 గా చూపించారు. అంటే స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడిన ఆ 9 రోజుల్లో ఈ దరఖాస్తు లేదనేది దీన్ని బట్టి అవగతమవుతుంది. ఒకపోతే రెండో పెద్ద దగా ఏమంటే.,02.01.2024 వ తేదీన గనిబోయిన లక్ష్మి చచ్చిపోయిందని అదే ప్రొసీడింగ్‌లో తహశీల్దార్ స్వయంగా పేర్కొన్నారు. కానీ గుట్టమల్లారం గ్రామపంచాయతీ వారి మరణ ధృవపత్రాన్ని పరిశీలిస్తే గనిబోయిన లక్ష్మి 01.01.1987 తేదీన మరణించినట్లు చూపించారు. పైగా 37 సంవత్సరాలు దాటిందతర్వాత 02.01.2024 తేదీన డెత్‌సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినట్లు అందులో చెప్పారు. వాస్తవానికి ఆ సంవత్సరం మొత్తంమీదా ఈ పంచాయతీలో మరణధృవీకరణ పత్రాలకు దరఖాస్తు చేసింది కేవలం 8మంది. కానీ తహశీల్దార్ వాడుకున్న బోగస్ డెత్‌సర్టిఫికెట్ లోని క్రమ సంఖ్య మాత్రం 10/2024 గా చూపించారు. లక్ష్మి మరణించినట్లుగా 1987 నాటి జనన మరణాల రిజిస్టర్లో ఎక్కడా లేదు. లక్ష్మి పుట్టింది 1989లో అని ఆమె సమీప బంధువులే చెప్పారు. అంటే పుట్టడానికి రెండేళ్ళముందే మనిషి చనిపోయిందన్నమాట. దగాకోర్ తహశీల్దార్ ఇలాంటి ప్రకృతి విరుద్ధ మోసాలెన్నో చేయగలరు. అసలు ఆమె ఈరోజూ బతికుండి నిక్షేపంలా తిరుగుతుంటే ఈ సర్టిఫికెట్లు మీద సిబిసిఐడి విచారణ జరిపించాల్సి ఉందే కదా. ఇక ఇందులోని "ఆ" దగాకోర్ తహశీల్దార్ మూడవ నాటకాన్ని చూస్తే.," గనిబోయిన లక్ష్మికి" పానుగంటి శ్రీదేవి" సోదరి అనీ.,ఆ శ్రీదేవి కూడా ఎస్టీనే అనీ.,ఈవిషయాలన్నింటినీ తమ మణుగూరు 2 వ సర్కిల్ గిర్దావార్ శ్రీనివాసే స్వయంగా క్షేత్రపరిశీలన చేసి మరీ అందించిన ఎంక్వయిరీ రిపోర్ట్ ఆధారంగానూ.,దీంతో పాటే తన స్వీయ స్థానిక విచారణ తదనంతరమూన్నూ.,అన్ని విషయాలూ నిజమేనని ధృవీకరించుకున్నాక లక్ష్మి పేరుతో ఉన్న 1.27 ఎకరాల భూమిని ఆమె సొంత సోదరి శ్రీదేవికి మార్చి పారేస్తున్నానని దగాకోర్ ప్రొసీడింగ్ జారీ చేశారు. అన్నీ అసత్యాలే అంతా మోసమే. ఏఒక్క దానికీ తత్తిమా సమాచారంతో పొంతన ఉండదు. అబద్దాలాడే వారికి జ్ఞాపకశక్తి ఉండాలని అందుకే అంటుంటారు.

**ఆ ప్రొసీడింగ్‌తో తనకు సంబంధం లేదు**

దీనిపై ఆరోజున ఎంక్వయిరీ రిపోర్ట్ సమర్పించినట్లు చెబుతున్న 2వ ఆర్ఐ శ్రీనివాస్ ప్రస్తుతం పినపాకలో పనిచేస్తున్నారు. ప్రభాతవార్త దీనిపై ఆయనను ప్రశ్నిస్తే విస్తుపోయే విషయాలు తెలిశాయి. అసలు లక్ష్మి నుంచి శ్రీదేవికి బదిలీ కాబటిన ఆస్తి అంశానికి సంబంధించి తానెలాటి ఎంక్వయిరీ రిపోర్ట్ ఇవ్వలేదని, ఇది సత్యదూరమని ఖండించారు. మరి ప్రొసీడింగ్‌లో "ఆ" తహశీల్దార్ స్పష్టంగా మిమ్మల్ని కూడా ఇరికించారు కదా అంటే.,అదంతా ఆ ఆఫీసర్ చేసిందే తప్ప తాను వేలు పెట్టలేదని, స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల్నే నిలువునా మోసం చేయగల్గిన ప్రబుద్ధులకు కింది స్థాయి ఉద్యోగుల్ని వంచించడం ఓ లెక్కా.

**బతికున్న మనిషి చనిపోయినట్లు బంధువులే సాక్ష్యం**

దగాకోర్ తహశీల్దార్ ఇందులో తనతోపాటు లక్ష్మి సమీప బంధువుల్నీ ఇరికించారు. ధరణి లాగ్ రిజిస్టర్లో రెండవ సాక్షిగా "గనిబోయిన కృష్ణవేణి తో సంతకం పెట్టించారు. ఈమె ఎవరో కాదు. సాక్షాత్తూ లక్ష్మి తోటికోడలు. అంటే తన తోటికోడలు చనిపోయిందని ఆ కుటుంబ సభ్యురాలే సాక్ష్యమన్నమాట. లంకమల్లారం సర్పంచ్‌గా పనిచేసిన ఈమెతోనే ఇలా చెప్పించడం ఎంత దారుణం. మరణించినట్లు చెబుతున్న లక్ష్మి ప్రస్తుతం ఈ కృష్ణవేణి పక్కపోర్షన్‌లో ఉంటున్నారట. ఈ వ్యవహారం మీద పెద్దఎత్తున ఫిర్యాదులు వెళ్ళబోతున్నాయి. లోతుగా విచారణ జరిగితే కృష్ణవేణి ఏం సమాధానం చెప్పుకుంటారో. ఇక్కడ ఇంకో గమ్మత్తయిన విషయం ఉన్నది. డెత్‌సర్టిఫికెట్ రిపబ్లిక్‌డే రోజు అంటే 26.01.2024 న ఇష్యూచేసినట్లుంది. ఆరోజు అసలు వర్క్ చేయరు. వీళ్ళు ఇంకో దుర్మార్గపు పోకడలు పోయారు. సక్సెషన్ కోసం స్లాట్‌బుక్‌చేసేందుకు తీసిన చలాన్‌లో ఎప్పుడో 01.01.1987లో మరణించినట్లు చూపించిన లక్ష్మికి 9573144057 నెంబర్‌మీద మొబైల్ ఫోన్ ఉన్నదని పొందుపరిచారు. దీంతోపాటే ఆమె ఆధార్‌కూడా. అసలు 1987 నాటికి మొబైల్‌ఫోన్‌లు గానీ, ఆధార్‌కార్డులు గానీ వచ్చాయా. రాలేదు కదా. మరి ఈ ఎంట్రీలేంటి ఈ కథలేంటి. ఈదొంగ భాగోతాలేంటో., దీనిపై ఉన్నతస్థాయి విచారణకు పెద్దఎత్తున్న ఫిర్యాదులు వెళుతున్నాయి. కాకపోతే "తనకేం సంబంధమనీ.. డెత్‌సర్టిఫికెట్ ఉన్నదనీ..పైగా ఆర్ఐ సర్టిఫై చేశారనీ.. అందుకే సక్సెషన్ ప్రొసీడింగ్ ఇచ్చాననీ" సార్ బొంకే ఛాన్సెస్ ఉన్నాయి. ఐతే "ఎస్టీ" గా మీరెలా ధృవీకరించారో, శ్రీదేవి అనే మహిళ,లక్ష్మికి సోదరి అని మీ స్వీయ స్థానిక విచారణలో మీకు ఎవరు చెప్పారో.,దీన్నుంచి మీరు తప్పించుకోవడం అంత తేలిక్కాదు సార్.

# హక్కులను హరించివేస్తున్న కేంద్రం

**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్‌పై తిరగబడాలి**

**ప్రైవేటీకరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం**

**కార్మికులు, కర్షకులు, ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం**

**విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెంలో భారీ ర్యాలీ**

**విజయవంతమైన సార్వత్రిక సమ్మె**

కొత్తగూడెం, జూలై 9 ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి




బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు.

కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని,

ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గొనె మని, విజయలక్ష్మి గ, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.